

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312 పేజీలు : 8+16 వెల : 6.50


**క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

**రాజ్యసభలో జెకె బిల్లును ప్రవేశపెట్టిన అమిత్‌షా**

5లో

## అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు

### -ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబర్ 11:** జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టురాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకాశ్మీర్, ≫2




# రద్దు సరైనదే

## కేంద్ర ఉత్తర్వులను సమర్థించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం

### జమ్ము-కాశ్మీర్‌పై కేంద్ర నిర్ణయాన్ని సవాల్ చేయలేం

### ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్

### వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము- కాశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయడం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివైచంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్‌చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ము కాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్ట్యా 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది ≫2



## మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్‌యాదవ్

### రెండువారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నాననిఅన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది.మల్హాగడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60 వేల ఓట్ల మెజారిటీతో, రెవా స్థానం నుంచి శుక్లా దాదాపు 21వేల మెజారిటీతో తమ ప్రత్యర్థులపైవిజయం సాధించారు. ≫2

# పూర్తి వివరాలతో రండి

## టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్‌కు సిఎంఓ నుంచి లేఖ

### పరీక్షల్లో జరిగిన అవకతవకలపై రేపు పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించనున్న సిఎం రేవంత్

### ఉద్యోగాల భర్తీ ప్రక్రియ, నోటిఫికేషన్లపై సమావేశంలో చర్చించిన సిఎం



**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణస్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) వ్యవహారాల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా దృష్టి సారించారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత వరుసగా శాఖలపై సమీక్షలను నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విద్యుత్ శాఖపై, రవాణా శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖపై సమీక్ష నిర్వహించారు. నిరుద్యోగులకు ఉద్యోగాల కోసం పరీక్షలను నిర్వహిస్తున్న టీఎస్‌పీఎస్సీపై సమీక్షను నిర్వహించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. రెండు రోజుల్లో సమీక్ష సమావేశం కోసం పూర్తి వివరాలతో రావాలని కోరుతూ సీఎంవో నుంచి టీఎస్‌పీఎస్సీ కార్యదర్శికి లేఖను సోమవారం పంపారు. టీఎస్‌పీఎస్సీపై రేపు(బుధవారం) సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగాల భర్తీకోసం టీఎస్‌పీఎస్సీపై సమీక్షను నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని సీఎంవో అధికారులు సీఎంకి అందించారు. అయితేపూర్తిస్థాయిలో సమీక్షను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో బుధవారం సమీక్షను నిర్వహించనున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో టీఎస్‌పీఎస్సీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాల కోసం నోటిఫికేషన్‌ను జారీ చేశారు.. వాటిలో ఎన్నింటికి పరీక్షలను నిర్వహించారు. అందులో ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ముగిసిన నోటిఫికేషన్లు ఎన్ని ఉన్నాయి.. వాటి ద్వారా ఎంత మంది ఉద్యోగాలు పొందారు అనే పూర్తి వివరాలతో రావాలని సీఎంవో కమిషన్‌కు సూచించినట్టు తెలుస్తోంది. అలాగే నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించకుండా ఉన్నవి.. పరీక్షల తేదిలను ప్రకటించినవి..పరీక్షల తేదిలను ప్రకటించాల్సినవి ఇలాంటి పూర్తి సమాచారంతో సమీక్ష సమావేశానికి రావాలని సీఎంవో సూచించినట్టు సమాచారం. సీఎంవో నుంచి వచ్చిన లేఖ ఆధారంగా పూర్తి వివరాల కోసం కమిషన్ సోమవారం సాయంత్రం సమావేశం అయినట్టు తెలిసింది. తిరిగి మంగళవారం కూడాఉదయం నుంచేసమావేశం నిర్వహించుకుని సీఎంవో అడిగిన పూర్తి సమాచారాన్ని సేకరించుకొని బుధవారం జరిగే సమీక్ష సమావేశానికి హాజరు కావాలని కమిషన్ భావిస్తోంది. అయితే బుధవారం జరిగే సమీక్ష సమావేశం అనంతరం రాష్ట్రంలో ఇప్పటికే తేదిలను ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలను వచ్చే ≫2

## ఛైర్మన్ జనార్దన్ రెడ్డి రాజీనామా

### ఆమోదించిన గవర్నర్ తమిళిసై

### కమిషన్ సభ్యులు ససేమిరా



**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ఛైర్మన్ బి జనార్దన్ రెడ్డి రాజీనామా చేశారు. జనార్ధన్‌రెడ్డి రాజీనామాను ఆమోదించిన గవర్నర్ అందుకు సంబంధించిన దస్త్రాన్ని ప్రభుత్వ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించారు. ఈ ఏడాదిలో జరిగిన గ్రూప్-1 ప్రిలిమ్స్ తోపాటు ఇతర పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజ్ కావడంతో.. టీఎస్‌పీఎస్సీ ≫2



## రైతుబంధు చెల్లింపులు మొదలు

### రూ. 2లక్షల రుణ మాఫీపై కార్యాచరణ తయారీకి సిఎం రేవంత్ ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్11:** రైతులకు పంట పెట్టుబడి సాయం(రైతుబంధు) చెల్లింపులను తెలంగాణ కొత్త ప్రభుత్వం ప్రారంభించింది. ఇప్పటికే ట్రెజరీలో ఉన్న నిధుల విడుదలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రైతుబంధు నిధులను సంబంధిత రైతుల ఖాతాల్లో వేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతుకు ఇబ్బంది కలగకుండా పంట పెట్టుబడి సహాయం అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ హామీ ఇచ్చిన రైతు భరోసా పథకానికి ఇంకా విధివిధానాలు ఖరారు కాలేదు. దీంతో గతంలో మాదిరి రైతులకు పెట్టుబడి సాయం చెల్లింపులు చేయా లని సిఎం ఆదేశించారు. ≫2

## కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిస్తాం

### మేడిగడ్డ సందర్శనకు ప్లాన్ చేయండి

### అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ ఆదేశం

7లో



సోమవారం హైదరాబాద్‌లో కెసిఆర్‌ను పరామర్శిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు

## కెసిఆర్‌ను పరామర్శించిన భట్టి, చంద్రబాబు, చిరంజీవి

### ఒకటి, రెండు రోజుల్లో మాజీ సిఎం డిశ్చార్జి: డాక్టర్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్11:** నగరంలోని యశోద ఆసుపత్రిలో తుంటి ఎముకకు శస్త్ర చికిత్స చేయించుకున్న బిఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావును ప్రముఖులు పరామర్శిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా కెసిఆర్ ఆరోగ్యం గురించి గవర్నర్ తమిళిసై వాకబు చేశారు.కెటిఆర్‌కు ఫోన్ చేసి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్న కెసిఆర్‌ను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధినేత చంద్రబాబునాయుడు పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కెసిఆర్ త్వరగా కోలుకుంటున్నారని, ఆరు వారాల్లో సాధారణ జీవితం గడుపుతారని చంద్రబాబు ఆకాంక్షించారు. కెసిఆర్‌ను పరామర్శించడానికే వచ్చానని, ఒక్కోసారి జీవితంలో దురదృష్టకరమైన ఘటనలు జరుగుతాయని, వాటన్నింటిని దాటుకుని ముందుకు వెళ్లాలన్నారు. తర్వాత కెసిఆర్‌ను రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పరామర్శించారు. ఆయనకు అందుతున్న వైద్య సేవలపైనా భట్టి ఆరా తీశారు. కెసిఆర్ వేగంగా కోలుకుంటున్నారని తెలిపారు. మరోవైపు సినీ ప్రముఖులు చిరంజీవి, ప్రకాశ్‌రాజ్.... తెలంగాణ మాజీ సిఎంను కలిసి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. నమస్కారం చేస్తూ కెసిఆర్ బెడ్ దగ్గరికి చేరుకుని పరామర్శించారు. కెసిఆర్‌ను ఉత్తేజపరిచే సంభాషణను కొనసాగించిన చిరంజీవి త్వరగా కోలుకొని సాధారణ స్థితికి రావాలని ఆకాంక్షించారు. అక్కడే ఉన్న డాక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఒకటి, రెండు రోజుల్లో కెసిఆర్‌ను డిశ్చార్జ్ చేస్తామని తెలిపిన డాక్టర్లు 8 వారాల్లోగా సాధారణ స్థితికి వస్తారని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన బిఎస్పీ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసి కెసిఆర్ ఆరోగ్యంపై ఆరాతీశారు. తర్వాత కెసిఆర్ బెడ్ వద్దకు వెళ్లి పరామర్శించారు. ≫2

## ఫైళ్లమాయంపై దర్యాప్తు ముమ్మరం

### పలువురిపై కేసు నమోదు

### అనుమానితులను ప్రశ్నిస్తున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని పశు సంవర్థకశాఖ కార్యాలయంలో కీలక పత్రాల మాయంపై పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సంఘటనా ప్రాంతాల్లో సీసీ టీవీ కెమెరాల పుటేజీని సేకరిస్తున్నారు. హైదరాబాద్ మాసాబ్‌ట్యాంక్‌లోని పశు సం వర్థక శాఖ కార్యాలయంలోకి మాజీ మంత్రి తలసాని శ్రీనివా సయాదవ్ ఓఎస్డీ కల్యాణ్ అక్రమంగా వెళ్లి, కీలక పత్రాలు, ఫైళ్లను తీసుకెళ్లారని నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే కేసు నమోదైంది. అతనికి సహకరించిన కంప్యూటర్ ఆపరేటరష్లు మోహన్, అటెండరష్లు వెంకటేశ్, ప్రశాంత్‌లపైనా కేసులు నమోదు చేశారు. పశుసంవర్థక శాఖ కార్యాలయంలో ఫైళ్ల మాయం వ్యవహారం బయటకు రాకుండా ఉండేందుకు అక్కడ ఉన్న సిసి టీవీ కెమెరాలను ధ్వంసం చేశారు. అలాగే అక్కడి సిబ్బంది సహాయంతో బీరువాలో ఉన్న కొన్ని ఫైళ్లను చింపేశారు. ఈ విధంగా చించేసిన ఫైళ్లను కూడా కారులో తరలించు కుపోయారు. అక్కడి నుండి వస్తువులు, ఫైళ్లను తరలించేందుకు ఆటో లను సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కీలకఆధారాలను సేకరించారు. ఇందంతా ముందస్తు ప్రణా ళిక ప్రకారమే చేసినట్లు నిర్ధారణకు వచ్చారు. అలాగే మాస బ్‌ట్యాంక్, మల్లేపల్లి, బంజారాహిల్స్ మార్గాల్లోని సిసి టీవీ కెమెరాల పుటేజీలను సేకరిస్తున్నారు.ఈ కేసుల్లో ప్రశ్నించేందుకు పలువురు అనుమానితులను పోలీసులు సిద్ధమయ్యారు. మరోపక్క వరుస ఘటనల నేప థ్యంలో ప్రభుత్వ కార్యాలయాల్లో కీలక ఫైళ్లు, పత్రాలకు సంబంధించి ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. కాగా అదే రోజు రాత్రి సాంకేతిక విద్యా మండలి కార్యాలయం నఉండి ఇద్దరు వ్యక్తులు ఫైళ్లను తీసుకెళుతుండటం గమనించిన కొందరు వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. అలాగే ≫2



సోమవారం హైదరాబాద్‌లో ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న మంత్రి శ్రీదర్‌బాబు

## ప్రజా దర్బార్ ఇక 'ప్రజావాణిగా' మార్పు

### ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్వహణ: మంత్రి శ్రీధర్‌బాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్11:** తెలంగాణ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభిస్తోంది. డిసెంబర్ 8 నుంచి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో ప్రారంభమైన ప్రజాదర్బార్‌కు వేల సంఖ్యలో వినతులు వస్తున్నాయి. ప్రజలు తమ సమస్యలపై పెద్ద ఎత్తున వినతి పత్రాలను సమర్పించేందుకు ప్రజా భవన్‌కు పెద్ద ఎత్తున వస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు 4వేల 471 వినతి పత్రాలు అందాయి. అందులో ఎక్కువ శాతం డబుల్ బెడ్ రూం, పెన్షన్లకు సంబంధించిన వినతి పత్రాలుఉన్నాయి. సోమవారంనిర్వహించిన ప్రజావాణికార్యక్రమంలో 1,143 వినతి పత్రాలు అందినట్లు ప్రజాభవన్ వర్గాలు తెలిపాయి. తెలంగాన సిఎం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రేవంత్‌రెడ్డి... గతంలో ప్రగతి భవన్‌గా ఉన్న సిఎం అధికారిక నివాసం పేరును మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌గా మార్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుంచే ప్రజా భవన్‌లో ప్రజల నుంచి వినతులను ముఖ్యమంత్రి రేవంత్ స్వీకరించారు. గత ప్రభుత్వం హయాంలో ప్రగతి భవన్ ఆవరణలోకి కూడా ప్రజలు వెళ్లలేకపోయారని, తమ ప్రభుత్వంలో ప్రజా దర్బార్ ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం తలుపులు తెరిచి ఉంటాయని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌ను ఇక నుంచి ప్రజావాణిగా పిలవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. ఈ ప్రజావాణిని ఇక నుంచి ప్రతీ మంగళ,శుక్ర వారాల్లో రెండు రోజులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ ప్రజావాణికి ఉదయం 10 గంటల లోపు జ్యాతిరావు పూలే ప్రజాభవన్‌కు చేరుకున్న వారికి అవకాశం ఇవ్వాలని సూచించారు. వికలాంగులు,మహిళలకు ప్రత్యేక క్యూలైనట్లు ఏర్పాటు చేయాలని,ప్రజల సౌకర్యార్థం తాగునీరు, ఇతర సౌకర్యాలను కల్పించాలని సిఎం రేవంత్ ఆదేశించారు.

కాగా, సోమవారంనాడు ప్రజాదర్బార్‌కు విజ్ఞాపన పత్రాలతో ప్రజలు భారీగా తరలి వచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన ప్రజల సమస్యలను తెలుసుకుని వారి వినతలును రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి డి.శ్రీధర్‌బాబు స్వీకరించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. పెద్దలు,వివిధ వర్గాలతో నెల రోజుల ≫2



సోమవారం హైదరాబాద్‌లో తమను మర్యాదపూర్వకంగా కలిసిన సిఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న జానారెడ్డి దంపతులు

# జానారెడ్డిని కలిసిన సిఎం

## మర్యాద పూర్వక భేటీ, గంటపైగా పలు అంశాలపై చర్చలు

### నా కుమారునికి మంత్రి పదవి అడగలేదు: జానారెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయం సిఎం రేవంత్‌రెడ్డి తన నివాసం నుంచి పార్టీ నేతలు వేం నరేందర్‌రెడ్డి, రోహిన్‌రెడ్డిలతో కలిసి జుబ్లీహిల్స్‌లోని జానారెడ్డి నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా జానారెడ్డి దంపతులు రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సిఎం పలువురు నేతలను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. అందులో భాగంగానే జానారెడ్డితో గంటకుపైగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అమలు తీరుపలు అంశాలపై చర్చించారు. అనంతరం జానారెడ్డి మీడియాతో మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ పరిపాలనకు అందరూ సహకరించాలని కోరారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు, నాయకులు ఐకమత్యంగా కలిసి పనిచేయాలని సూచించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజాభిమానం సొంత చేసుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డికి సూచించానని తెలిపారు. కెసిఆర్‌కు గాయం కావడం చాలా బాధాకరం అన్నారు. యశోద ఆసుపత్రిలో ఆయన్ను పరామర్శించడానికి వెళ్లాలన్నారు. కెసిఆర్ సాధ్యమైనంత త్వరగా కోలుకోవాలని ప్రతిపక్షనాయకుడిగా ఆయన సలహాలు, సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాలు మంత్రిగా ఉన్నాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాను ఎన్నో శాఖల మంత్రి పదవులు చేశానని, నాకిప్పుడు ఏ మంత్రి పదవి అవసరం లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆలోచిస్తున్నారు. నల్గొండ పార్లమెంటుకు పోటీ చేస్తానని గతంలో అన్నారు. పార్టీ ఆదేశిస్తే పోటీ చేస్తానన్నారు. నాకుమారుడు జైవీర్‌కు మంత్రి పదవి ఇవ్వాలని అడగలేదని, ప్రస్తుతం అతడు ఎమ్మెల్యే ఉన్నాడు. ఇంకా జూనియర్ మాత్రమే అన్నారు. ఇప్పుడే పదవులు అడగలేం, పదవులు కూడా సమంజసం కాదన్నారు.

## అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు

≫ లద్దాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్ముకశ్మీర్, లద్దాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా: ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే.దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని ఆయన అన్నారు.

### వారం - వర్జ్యం

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, శ్వేత కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

### వారఫలం

**మేషం:** నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం:** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం:** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం:** నూతన ఫైనాన్షియల్ స్కీమ్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం:** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య:** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం:** మీ ఆలోచనలు దుర్మార్గ సోపానం. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పదవిని పొందుతారు.

**మకరం:** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని ప్రయత్నిస్తుంటారు.

**కుంభం:** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోల్, హైదరాబాద్

# ఆర్టికల్ 370 రద్దు సరైనదే

≫ తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారంరాష్ట్రపతికి ఉందని,హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టంచేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలలో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో తాము జోక్యంచేసుకోబోమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లయింది. 370వ అధికరణం రద్దుపై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయినపుడు ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారనిఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతిచర్యను సవాల్‌చేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేకేంద్రనిర్ణయం సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్‌గవాయి,జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీంకోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది.

ఐదు గురుసభ్యుల ధర్మాసనం జమ్ముకాశ్మీర్‌కు వచ్చేఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులోనే అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించాయని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్ముకాశ్మీర్ జనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాదం నిర్మూలన ద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్ముకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగడా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్,జస్టిస్ సంజీవ్‌ఖన్నా మరో రెండు తీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్ముకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్ముకశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తుచేయాలని ఆదేశించారు. కాగా ఆగస్టు ఐదు 2019న జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్ముకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతంగా లడక్‌ను ఏర్పాటుచేసింది. ఈనిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేసాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్‌నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.



సోమవారం హైదరాబాద్‌లో కెసిఆర్‌ను పరామర్శించిన డిప్యూటీ సిఎం భట్టి, మెగాస్టార్ చిరంజీవి

## కెసిఆర్‌ను పరామర్శించిన భట్టి, చంద్రబాబు, చిరంజీవి

≫ సోమవారంనాడు మాజీ మంత్రులు గంగుల కమలాకర్, మల్లారెడ్డి, మోత్కుపల్లి నర్సింహులు, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, బిఆర్‌ఎస్ నేతలు చల్మడ లక్ష్మీ నరసింహారావు, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు. ప్రముఖుల పరామర్శల దృష్ట్యా సోమాజీగూడ వద్ద భద్రతను కట్టుదిట్టం చేసి వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రిస్తున్నారు.

# చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా

≫ ప్రతిష్ట మసకబారింది. ఈ నేపథ్యంలో కమిషన్ చైర్మన్‌తోపాటు సభ్యులు రాజీనామా చేయాలని అప్పటి ప్రతిపక్షాలు, విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాలు డిమాండ్ చేశాయి. రాష్ట్రంలో నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి వివిధ శాఖలపై సమీక్షలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే సోమవారం టీఎస్‌పీఎస్‌సీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమీక్ష సమావేశానికి కమిషన్ చైర్మన్‌తోపాటు.. కార్యదర్శి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషన్‌లో జరిగిన విషయాలను సీఎం రేవంత్‌రెడ్డికి వివరించిన చైర్మన్ తాను చైర్మన్‌గా రాజీనామా చేయాలనుకుంటున్నానని చెప్పినట్టు తెలిసింది. అందుకు సీఎం రేవంత్‌రెడ్డి అంగీకారం తెలిపడంతో సచివాలయం నుంచి నేరుగా గవర్నర్ కార్యాలయానికి వెళ్లి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలని వెళ్లగా.. గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో గవర్నర్ కార్యదర్శికి తన రాజీనామా లేఖలను సమర్పించినట్టు తెలిసింది. ఆ తరువాత గవర్నర్ టీఎస్‌పీఎస్‌సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి రాజీనామాను గవర్నర్ తమిళ సై ఆమోదించి అందుకు సంబంధించిన దస్త్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపించినట్టు తెలిసింది. కమిషన్‌కు చెందిన చైర్మన్ మాత్రమే రాజీనామా చేశారు. మిగిలిన సభ్యులు ఎవరూ కూడా రాజీనామా చేయలేదని తెలిసింది. ప్రశ్నాపత్రాల లీకేజీతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. తాము ఎందుకు రాజీనామా చేయాలని సభ్యులు భావిస్తున్నట్టు తెలుస్తోంది. తాము రాజీనామా చేయబోమని సభ్యులు తమ సన్నిహితుల దగ్గర చెప్పినట్టుగా తెలుస్తోంది. టీఎస్‌పీఎస్‌సీ గత ఏడాది నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్‌తోపాటు ఇతర పోటీ పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లేకేజ్ అయిన విషయంపై పోలీసు కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించి కేసును విచారించడానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ తన నివేదికను కూడా ప్రభుత్వానికి సమర్పించింది. గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నాపత్రమే లీకైన నేపథ్యంలో రాష్ట్రంలోని నిరుద్యోగులు ఈ కమిషన్ నిర్వహించే పరీక్షలపై నమ్మకం కలిగి లేకపోవడంతో.. కమిషన్ నిర్వహించబోయే పరీక్షలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే కమిషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి రాజీనామా చేయడంతో.. ఇప్పటికే ప్రకటించిన గ్రూప్-2 పరీక్షలు జనవరి 6, 7 తేదిల్లో జరిగే అవకాశం కనిపించడం లేదు. కొత్తగా చైర్మన్‌ను నియమించిన అనంతరం సమీక్ష నిర్వహించిన తరువాతనే రాష్ట్రంలో పోటీ పరీక్షలను నిర్వహించే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది.

# ఫైళ్లుమాయంపై దర్యాప్తు ముమ్మరం

≫ తెలంగాణ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ కార్యాలయంలో ఫైళ్ల చోరీ యత్నం జరిగిందంటూ అందిన ఫిర్యాదుకు సంబంధించిన కేసులో హైదరాబాద్ అబిడ్స్ పోలీసులు పురోగతి సాధించారు. కార్యాలయ ఆవరణలోని మాజీ మంత్రి సబిత కార్యాలయాన్ని ఆరు నెలల క్రితమే ఇక్కడి నుండి కొత్త సచివాలయంలోకి మార్చారు. అదే సమయంలో ఫైళ్లు, ఇతర సామాగ్రి తీసుకెళ్లారు. అయితే మాజీ మంత్రి కార్యాలయంలో పాత ఫర్నిచర్, రెండు తుప్పు పట్టిన అల్మారాలను వదిలేసి వెళ్లారు. వాటిని తీసుకెళ్లేం దుకు ప్రయత్నిస్తూ అదే కార్యాలయంలో అటెండర్లుగా పని చేస్తున్న మహ్మద్ షరీఫ్, రవిలు ఇరుక్కున్నారు. గూడ్స్ ఆటో తీసుకొచ్చి పాత ఫర్నిచర్‌ను తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన కొం దరు పోలీసులకు సమాచారంఇచ్చారు. కార్యాలయం వాచ్‌మన్ స్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన అబిడ్స్ పోలీసులు ఇద్దరినీ పిలిపించి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. విరిగిన కుర్చీలు, రెండు అల్మారా లను తీసుకెళ్లేందుకు శాఖలోని ఓ అధికారి అనుమతి తీసుకొని వచ్చామని, అయితే అక్కడ ఫొటోలు అలజడి కనిపించడంతో భయంతో పారిపోయినట్లు వారు పోలీసులకు తెలిపారు.

# పూర్తి వివరాలతో రండి

≫ ఏడాది జనవరి 6, 7 తేదిల్లోనే నిర్వహిస్తారా? లేకపోతే తేదిలను మార్చుతారా? అనేది తేలే అవకాశం ఉంది. అలాగే ఇప్పటికే రెండు సార్లు జరిగి రద్దయిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలకు సంబంధించిన తేదిలను, అలాగే ఇప్పటికే దరఖాస్తులను స్వీకరించి తేదిలను ప్రకటించని గ్రూప్-3 పోస్టులకు సంబంధించిన తేదిలను కమిషన్‌తో చర్చించి నిర్వహించడానికి ప్రభుత్వం అంగీకారం తెలుపుతుందా? లేకపోతే కమిషన్ చైర్మన్‌తోపాటు ఇతర సభ్యులను రాజీనామా చేయాలని కోరుతుందా? అనే మీమాంశ కొనసాగుతోంది. గ్రూప్-2తోపాటు డీఎస్‌సీ తేదిలను కూడా వాయిదా వేశారు. గ్రూప్-2 తేదిలను ప్రకటించగా.. డీఎస్‌సీ తేదిలను ప్రకటించ లేదు. అయితే గ్రూప్-2తోపాటు.. డీఎస్‌సీలోనూ మరికొన్ని పోస్టులను చేర్చాలని నిరుద్యోగులు కోరుతున్నారు. అదనపు పోస్టులను చేర్చి పరీక్షలను నిర్వహించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కమిషన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేయడమే కాకుండా కొత్త కమిషన్‌ను నియమించి పరీక్షలను నిర్వహించాలని కాంగ్రెస్‌తోపాటు అప్పటి ప్రతిపక్షాలు, విద్యార్థి, యువజన, నిరుద్యోగ సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలో ఇదే కమిషన్‌తో పరీక్షలను నిర్వహిస్తారా? లేకపోతే కొత్త కమిషన్‌ను నియమించిన తరువాత పరీక్షలను నిర్వహిస్తారా? అనేది టీఎస్‌పీఎస్‌సీ కమిషన్ చైర్మన్, సభ్యులతో ప్రభుత్వం సమీక్ష నిర్వహించిన అనంతరం నిర్ణయించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# మధ్యప్రదేశ్ సిఎంగా మోహన్‌యాదవ్

≫ వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడి నట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియోసాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్దుహోమా అఖండమెజారిటీతోగెలిచి ముఖ్యమంత్రి అయ్యారు.కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్ వారసుడిగా నియమించారు. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్‌లో శివరాజ్‌సింగ్ చౌహాన్ నాలుగుసార్లు సిఎంగా పదవి చేపట్టి పార్టీలో బాగా పేరున్న అగ్రనేత. అయితే ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలల్లో ఆయనను పార్టీ పక్కనపెట్టినట్లు అనిపించింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీని చరిష్మా చూపిస్తూనే బిజెపి నాయకత్వం ఎన్నికల్లో ప్రచారం చేపట్టింది. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్ నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

# చెల్లింపులు మొదలు

≫ వ్యవసాయ శాఖపై సోమవారంనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్రంలో వ్యవసాయ శాఖ, సంబంధిత విభాగాల పనితీరు, రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుపై విస్తృతంగా చర్చించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని రైతులకు రెండు లక్షల మేరకు రుణమాఫీ చేసేందుకే తగు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని ఉన్నతాధికారులను సిఎం ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,హ్యాండ్లూమ్స్,టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎంఒ కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు హాజరయ్యారు.

## 'ప్రజావాణిగా' మార్పు

≫ పాటు ప్రజా సమస్యలను కూలంకషంగా చర్చించి మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. పారదర్శకంగా,జవాబుదారీతనంతో తమ ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ విజ్ఞాపనపత్రంలో సమస్యతో పాటు అడ్రస్‌ఫోన్‌నంబర్ రాయాలని సూచించారు. తద్వారా దరఖాస్తుదారుల సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కరించుట కువీలవుతుందని తెలిపారు. కాగా ఈనెల 17న నిర్వహించనున్న టిఎస్ జెన్కో ఏఈ పరీక్షను వాయిదా వేయాలని అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. అదే రోజు రెండు,మూడు పరీక్షలు వున్నట్లు అభ్యర్థులు వివరించారు. ఈ అంశాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో చర్చించి టిఎస్ జెన్కో ఏఈ ఎక్సామ్ వాయిదాపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. తమకు ఇచ్చే గౌరవ వేతనాన్ని ప్రతి నెలా రెగ్యులర్‌గా ఇవ్వాలని మధ్యాహ్న భోజన వంట కార్మికులు విజ్ఞాపన పత్రం అందజేశారు. కాగా, సోమవారంనాడు ప్రజా దర్బార్ నిర్వహణకు జిహెచ్‌ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోజ్ సమన్వయం చేశారు. ఆయుష్ విభాగం డైరెక్టర్ హరిచందన, సీనియర్ ఐఏఎస్ అధికారి ముషరాఫ్ అలీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిసెట్టి, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేశ్ దోత్రి ఇతర అధికారులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 561800
2nd Prize Rs.7000/- 39295
3rd Prize Rs.3500/-
14388 23559 35655 53416 56654
67528 80414 87420 97831 97849
4th Prize Rs.200/-
0829 2899 4276 7004 7022 8575 8691
8716 9503 9534
5th Prize Rs.100/-
1128 1925 2382 3616 4327 4462 4852
7453 8417 9180
6th Prize Rs.50/-
0095 1648 3529 5266 6244 7396 9099
0127 1727 3553 5316 6261 7438 9338
0280 1768 3626 5327 6404 7498 9476
0635 1794 3679 5398 6486 7702 9521
0841 1862 3935 5402 6490 7789 9524
0865 1943 4217 5522 6521 7852 9561
0866 2204 4228 5577 6533 8050 9638
1083 2299 4238 5632 6598 8080 9690
1155 2543 4247 5684 6656 8083 9721
1188 2676 4358 5693 6726 8105 9891
1220 2750 4385 5725 6789 8511
1319 2885 4408 6009 6931 8512
1422 3064 4444 6130 7007 8771
1432 3171 4729 6139 7080 8857
1492 3366 5120 6194 7349 8981

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 943799
2nd Prize Rs.7000/- 21165
3rd Prize Rs.3500/-
00735 21206 44436 47917 53851
58918 59020 78410 93231 97703
4th Prize Rs.200/-
4706 4850 5055 5212 6908 7433 7874
8359 8613 9313
5th Prize Rs.100/-
0457 1810 4375 5174 6683 7477 7717
7760 9664 9920
6th Prize Rs.50/-
0040 0863 2373 3694 5523 6943 8049
0130 1286 2444 3737 5533 6982 8053
0148 1389 2523 3781 5623 7070 8185
0278 1554 2614 3802 5657 7098 8532
0304 1738 2628 4103 5713 7125 8568
0396 1768 2736 4474 5957 7173 8871
0421 1993 2777 4481 5970 7403 8894
0430 2025 3016 4484 6073 7617 9010
0592 2076 3156 4490 6129 7626 9622
0605 2134 3170 4491 6417 7627 9864
0640 2189 3185 4772 6611 7684
0690 2195 3379 4778 6744 7766
0710 2266 3413 5124 6758 7773
0744 2319 3510 5371 6863 7776
0837 2350 3691 5426 6885 7938

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 441228
2nd Prize Rs.7000/- 48575
3rd Prize Rs.3500/-
14712 16948 25571 27435 28139
28530 56658 71255 86834 99348
4th Prize Rs.200/-
1496 2631 3539 5296 5536 8549 8630
9421 9474 9611
5th Prize Rs.100/-
0301 1928 3937 4074 5859 6613 7255
8645 9678 9859
6th Prize Rs.50/-
0075 1707 3444 4427 6056 7668 9417
0202 1773 3446 4569 6116 7887 9418
0303 2102 3554 4596 6187 8374 9669
0383 2124 3570 4822 6390 8499 9693
0482 2313 3626 4951 6519 8611 9708
0652 2358 3628 4975 6675 8680 9738
0788 2426 3858 5079 6781 8763 9770
0925 2577 3869 5130 6830 8799 9801
1040 2784 3893 5260 6930 8894 9943
1120 2897 4078 5496 6936 8960 9950
1220 2951 4100 5585 6945 9073
1241 3028 4148 5615 7060 9117
1261 3164 4157 5645 7192 9244
1539 3171 4183 5948 7217 9295
1657 3413 4326 6021 7388 9364

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 255671
2nd Prize Rs.7000/- 32335
3rd Prize Rs.3500/-
32068 33860 39152 40831 41723
44458 52753 82917 85336 93098
4th Prize Rs.200/-
2018 2023 4051 4375 6221 6679 8824
9087 9449 9545
5th Prize Rs.100/-
3408 3597 4068 4410 5137 5432 7091
8826 9112 9366
6th Prize Rs.50/-
0077 1800 3428 5435 6930 8184 9292
0371 1838 3468 5483 7129 8288 9298
0377 2059 3534 5589 7317 8299 9299
0388 2109 3579 5610 7386 8311 9495
0514 2200 3823 5995 7441 8397 9566
0646 2459 3963 6026 7490 8496 9604
0709 2647 3965 6076 7525 8502 9756
0983 2659 4214 6161 7614 8530 9809
1027 2873 4220 6217 7652 8713 9926
1222 2914 4259 6256 7662 8831 9984
1286 2939 4266 6315 7960 8895
1352 3016 4367 6670 8094 8998
1561 3039 4578 6797 8095 9128
1696 3299 4582 6817 8114 9141
1700 3409 4708 6876 8126 9248

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 368242
2nd Prize Rs.7000/- 42262
3rd Prize Rs.3500/-
14167 32716 43189 54971 64123
64401 72011 92059 93577 98964
4th Prize Rs.200/-
1196 2741 6374 7283 8048 8165 8507
8739 9069 9816
5th Prize Rs.100/-
2381 3651 3659 4009 4447 4670 6661
7372 7933 8412
6th Prize Rs.50/-
0055 1743 3064 4548 5406 7065 8887
0082 1774 3093 4599 5474 7142 8985
0286 1935 3163 4605 5524 7380 9077
0365 1967 3172 4623 5607 7404 9195
0426 1999 3440 4625 5687 7825 9257
0893 2007 3551 4626 5688 8083 9352
0917 2024 3585 4804 5852 8116 9464
0954 2075 3618 5020 6236 8192 9524
0995 2142 3846 5056 6394 8429 9823
1201 2326 3902 5061 6481 8501 9939
1499 2358 3905 5083 6651 8606
1574 2401 4150 5290 6660 8730
1617 2416 4255 5317 6725 8767
1643 2502 4375 5319 6733 8768
1682 2933 4446 5385 7053 8875

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 126575
2nd Prize Rs.7000/- 50403
3rd Prize Rs.3500/-
04613 07293 10641 19235 33884
36789 61796 67719 85991 94497
4th Prize Rs.200/-
0432 0787 2875 3042 3230 4038 4536
7098 8703 9577
5th Prize Rs.100/-
0874 1371 1919 2305 2544 3974 6945
7287 9178 9909
6th Prize Rs.50/-
0209 2080 3424 4931 6306 7916 8875
0239 2104 3425 5019 6332 7921 9002
0309 2134 3451 5031 6460 8002 9183
0371 2180 3572 5255 6523 8010 9231
0453 2252 3751 5310 6677 8075 9246
0631 2396 3806 5420 6679 8116 9520
1079 2549 3875 5422 6741 8172 9567
1106 2607 4083 5482 7073 8177 9568
1177 2749 4120 5774 7281 8214 9625
1366 2973 4208 5823 7368 8237 9814
1514 3006 4223 5894 7377 8460
1588 3015 4280 5953 7409 8604
1885 3098 4299 6038 7600 8776
1992 3122 4670 6120 7730 8807
2006 3397 4914 6209 7776 8840

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 217334
2nd Prize Rs.7000/- 65472
3rd Prize Rs.3500/-
05142 12693 39528 43815 66049
66314 72382 82419 85750 97550
4th Prize Rs.200/-
0028 3034 5158 5989 6361 6961 7219
7645 8514 9578
5th Prize Rs.100/-
0150 0477 1078 1429 1785 2400 3502
5744 5954 9285
6th Prize Rs.50/-
0238 1775 3225 4793 6053 7667 8760
0278 1897 3341 4817 6404 7738 8765
0344 2278 3365 4823 6485 7766 8893
0422 2314 3473 5025 6564 7809 9063
0562 2337 3680 5053 6565 7850 9453
0595 2363 3809 5114 6793 7861 9523
0745 2387 4057 5151 6905 7885 9555
0932 2738 4075 5292 7034 7991 9624
0969 2742 4136 5526 7231 8101 9657
1042 2793 4195 5602 7234 8343 9943
1146 2824 4493 5704 7436 8420
1323 2867 4543 5782 7443 8454
1358 2889 4568 5936 7460 8559
1570 2951 4618 6009 7503 8593
1612 3058 4672 6045 7520 8629

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 672710
2nd Prize Rs.7000/- 82899
3rd Prize Rs.3500/-
07977 08026 20095 20432 43403
64865 83434 94952 96042 98487
4th Prize Rs.200/-
1634 2278 2452 3691 4003 5615 6757
7415 8813 9216
5th Prize Rs.100/-
0639 1034 1633 2173 3252 6205 6464
7390 7954 9732
6th Prize Rs.50/-
0090 1364 3441 4863 6738 7914 9089
0145 1461 3548 4918 6796 8028 9190
0329 1543 3561 5071 6804 8068 9287
0486 1960 3590 5166 6872 8267 9480
0561 2268 3822 5225 6957 8315 9595
0600 2282 3855 5247 7020 8545 9597
0820 2345 3915 5375 7033 8604 9687
0896 2559 3947 5577 7084 8680 9769
0921 2662 4062 5589 7187 8795 9883
0934 2766 4177 5744 7205 8898 9973
0982 3084 4530 5951 7379 8901
1086 3098 4555 6003 7618 8955
1090 3273 4712 6199 7673 8997
1197 3308 4809 6291 7875 9029
1273 3309 4826 6690 7881 9041

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 867142
2nd Prize Rs.7000/- 85907
3rd Prize Rs.3500/-
25097 27836 46094 46427 48245
54926 65409 76495 87004 87799
4th Prize Rs.200/-
0211 0513 1875 3379 3422 4150 4216
6007 7154 7471
5th Prize Rs.100/-
0408 0844 1411 2299 5032 5070 5414
6838 9340 9691
6th Prize Rs.50/-
0190 1772 3468 5330 6364 7806 9254
0290 1810 3472 5332 6383 7857 9332
0482 1835 3535 5359 6392 7866 9362
0622 2019 3651 5444 6606 7913 9473
0758 2302 3929 5544 6640 8093 9503
0859 2470 3978 5751 6961 8286 9586
0959 2539 3999 5808 7059 8312 9634
1132 2542 4012 5895 7082 8361 9642
1138 2688 4178 6000 7120 8647 9668
1195 2830 4276 6044 7167 8753 9919
1247 3002 4468 6066 7361 8870
1338 3123 4789 6068 7392 9016
1363 3129 4977 6097 7595 9110
1645 3305 5139 6165 7640 9132
1653 3355 5241 6325 7708 9215

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 743249
2nd Prize Rs.7000/- 37711
3rd Prize Rs.3500/-
08458 17613 18423 69062 71051
79611 81202 84919 90258 96204
4th Prize Rs.200/-
0042 2462 2998 3628 5964 6076 6982
7324 8899 9304
5th Prize Rs.100/-
0146 2200 3091 4330 6126 6724 6999
7636 8456 8642
6th Prize Rs.50/-
0068 1383 2218 3848 4974 6902 8649
0129 1387 2322 3974 5054 6941 8803
0136 1617 2391 3991 5349 7220 8833
0175 1691 2453 4021 5396 7448 9013
0250 1807 2670 4102 5437 7536 9115
0432 1861 2783 4114 5610 7655 9215
0488 1882 2850 4341 5691 7748 9337
0534 1917 2912 4356 5785 7755 9638
0558 1972 2934 4376 6050 7884 9642
0670 1988 3012 4542 6329 8089 9871
0671 2045 3496 4680 6351 8199
0708 2047 3506 4781 6361 8286
1000 2130 3638 4782 6428 8321
1043 2131 3643 4815 6565 8619
1309 2201 3717 4838 6574 8623

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 351105
2nd Prize Rs.7000/- 73892
3rd Prize Rs.3500/-
16375 16890 27487 27768 49589
51975 62632 73246 84559 95733
4th Prize Rs.200/-
0551 2075 2148 4057 4444 6583 7001
7093 7358 9425
5th Prize Rs.100/-
2685 3210 3411 4079 4614 5927 6124
6243 7483 9535
6th Prize Rs.50/-
0140 2333 3140 4441 5734 7361 8899
0209 2364 3207 4551 5784 7380 8952
0390 2417 3236 4599 6035 7494 9230
0823 2429 3471 4604 6172 7520 9273
0998 2430 3491 4801 6313 7702 9314
1022 2558 3722 4919 6742 7885 9389
1132 2572 3729 5048 6780 7931 9473
1698 2604 3746 5068 6803 7967 9654
1821 2683 3752 5176 6852 8101 9700
1833 2699 3775 5190 6914 8108 9713
1931 2762 3871 5220 6935 8217
1962 2763 3899 5278 7043 8291
2021 3032 3973 5369 7208 8355
2131 3035 4023 5544 7281 8511
2133 3096 4064 5672 7305 8713

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 761169
2nd Prize Rs.7000/- 61640
3rd Prize Rs.3500/-
15861 26725 37411 48504 59106
61458 72341 83405 83964 94922
4th Prize Rs.200/-
1447 1719 2009 2822 4079 4511 6085
7729 7950 9891
5th Prize Rs.100/-
0021 2799 6499 6840 6919 7022 8016
8850 9349 9735
6th Prize Rs.50/-
0175 2409 3846 5252 6603 8138 9009
0260 2694 3860 5341 6696 8139 9125
0422 2797 3922 5655 6809 8190 9147
0529 2967 3984 5663 6848 8372 9248
0681 2995 4098 5711 6950 8411 9328
0686 3052 4313 5776 7027 8461 9384
0714 3136 4400 5806 7166 8531 9621
0836 3269 4708 5919 7218 8653 9690
0892 3459 4811 5969 7269 8674 9769
1012 3518 4815 6018 7319 8718 9857
1668 3767 4840 6400 7799 8721
1767 3777 4955 6417 7894 8784
2017 3812 4966 6446 7973 8839
2049 3823 5053 6478 8109 8898
2085 3837 5135 6555 8110 9002

# సహకార బ్యాంక్‌లకు ఆర్బీఐ ఝలక్

● వీటిలో తెలంగాణకు చెందిన డిసిసిబి కూడా..

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** కొంతకాలంగా మార్గదర్శకాలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంటోంది. తాజాగా ఇదే బాటలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 4 సహకార బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్ షాక్‌నిచ్చింది. వీటిలో తెలంగాణలోని ఒక బ్యాంకు కూడా ఉండటం విశేషం. నియంత్రణ లోపాల కారణంగా 4 బ్యాంకులకు పెద్ద మొత్తంలో జరిమానాలు విధించింది. ఇవన్నీ సహకార బ్యాంకులే కావడం గమనార్హం. వీటిలో తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్‌లోని ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) లిమిటెడ్ కూడా ఉంది.

ఇది నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) మార్గదర్శకాలను పాటించ లేదని, నిబంధనలు ఉల్లంఘనకు పాల్పిండిందని రిజర్వ్ బ్యాంక్ వెల్లడించింది. దీంతో ఈ బ్యాంకుకు 10 వేల రూపాయల చొప్పున జరిమాన విధిస్తూ రిజర్వ్ బ్యాంక్ నిర్ణయం తీసుకుంది. అలాగే రాజర్షి షాహు సహకారి బ్యాంక్ లిమిటెడ్, ది డిస్ట్రిక్ట్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ కాగా, సరిపడినంత మూలధనం లేకపోవడం, సంపాదన అంచనాలు లేనందున మరో సహకార బ్యాంకు లైసెన్స్‌ను కూడా రద్దు చేసింది. ఇందులో భాగంగా రాజర్షి షాహూ బ్యాంకుకు లక్ష రూపాయలు చొప్పున జరిమానా విధించింది. ఇది మహారాష్ట్రలోని పుణే కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డిపాజిట్ అకౌంట్ల నిర్వహణకు సంబంధించి రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన మార్గదర్శకాలను ఈ బ్యాంకు పాటించ లేదు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కనీస బ్యాలెన్స్ నిర్వహించని వారికి ఫిక్స్‌డ్ పీనల్ చార్జీలు విధించి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడింది. అలాతే ఉత్తరప్రదేశ్‌లోని సీతాపుర్ కేంద్రంగా పనిచేస్తున్న అర్బన్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. ఈనిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని వెల్లడించింది. బ్యాంకు దగ్గర మూలధనం లేకపోవడం, ఆదాయ అంచనాలు లేకపోవడమే ప్రధాన కారణంగా పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ బ్యాంకు వ్యాపార లావాదేవీలను నిర్వహించవద్దని స్పష్టం చేసింది. అలాగే మహారాష్ట్రలోని సతారాలోని ది ప్రాథమిక్ శిక్షక్ సహకారి బ్యాంక్‌కు లక్ష రూపాయల మేర జరిమానా వేసింది. ఈ బ్యాంక్ బుల్లెట్ రీపేమెంట్ స్కీమ్ కింద నిర్థిష్ట పరిమితిని మించి గోల్డ్ లోన్లు మంజూరు చేసినట్లు పేర్కొంది. అలాగే ముంబాయిలోని పటాన్ సహకార బ్యాంక్‌కు కూడా లక్ష రూపాయల ఫైన్ వేసింది. కెవైసీ మార్గదర్శకాలను పాటించడంలో ఈ బ్యాంకు విఫలమైందని తెలిపింది.

# 'కాళేశ్వరం' నిర్వాసితులను ఆదుకొంటాం

● మంత్రి శ్రీధర్‌బాబు హామీ

● తమకు మంచిరోజులు వస్తాయనే నమ్మకంతో నిర్వాసిత రైతులు

**మంథని - ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూలంగా మంథని నియోజకవర్గంలోని ప్రజలకు ఏలాంటి ఉపయోగం లేకపోవటంతో పాటు ఈ ప్రాంత రైతాంగానికి సంబంధించిన వేలాది ఎకరాల భూములు ప్రాజెక్టు కింద పోవటమే కాకుండా ఉన్న పోలాలు ముంపుకు గురవుతూ రైతులు అనేకవిధాలుగా నష్టపోతున్నారు. ఈ తరుణంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితుల సమస్యలను ముంపు రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామి ఇచ్చిన శ్రీధర్‌బాబు నేడు రాష్ట్ర మంత్రి కావటంతో కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులు మంత్రి శ్రీధర్‌బాబుపైన కోటి ఆశలు పెట్టుకున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు, పంపుహౌజ్‌ల నిర్మాణాలతో వేలాది ఎకరాల పంటపోలాలు ప్రాజెక్టులో కలిసిపోయాయి. అదేవిదంగా ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ మూలంగా వేలాది ఎకరాలు ఏడాది పొడవునా నీటమునిగి పోయి ఉండటంతో రైతులు తమ భూముల్లో సాగుచేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఒక పక్క కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు తీవ్రంగా నష్టపోగా మరోపక్క ఇసుక క్వారీల మూలంగా నియోజకవర్గంలోని రహదారులు పూర్తిగా విధ్వంసమైపోయాయి. ఆయా గ్రామపంచాయతీలకు, మండలాలకు సెస్ రూపంలో రావల్సిన డబ్బులు రాకపోవటంతో అభివృద్ధి జరుగకపోవటంతో పాటు ఉన్న అభివృద్ధి పనులు పాడైపోయే పరిస్థితి ఏర్పడింది. వీటన్నింటిపైన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత సమీక్షించి అందరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని శ్రీధర్‌బాబు ఎన్నికల సమయంలో చెప్పటంతో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తో పాటు శ్రీధర్‌బాబుకు అత్యంత కీలకశాఖలను కేటాయించటంతో ఇక తమ సమస్యలు పరిష్కారం అవుతాయని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వాసితులు భావిస్తున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితులను అసలు పట్టించుకోలేదని రైతు పలు సార్లు రోడ్డెక్కి నిరసనలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సుందిళ్ల బాయరేజీతో మంథని మండలం సిరిపురం, గుంజపడుగు, ఉప్పట్ల, పోతారం, మంథని, ఖానాపూర్, ఖాన్‌సాయిపేట, ఆరెంద, వెంకటాపూర్, మల్లారం అదేవిధంగా అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల మూలంగా ఆయా మండలాలకు చెందిన రైతుల వేలాది ఎకరాలు



కాళేశ్వరం ప్రాజెక్టు

ముంపుకు గురవుతున్నాయి తమకు పంట నష్టపరిహారం చెల్లించాలని రైతులు ఎన్నిసార్లు ఆందోళనలు చేససినా వారికి పూర్తిస్థాయిలో పరిహారం రాక అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావటంతో అదేవిధంగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు రాష్ట్రంలో కీలక మంత్రిశాఖలు చేపట్టడంతో ఇక మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం ప్రాజెక్టు భూనిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని రైతులు ఆశాభావంలో ఉన్నారు.

**నష్టపోయిన వారందరికి న్యాయం చేస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు**

మంథని నియోజకవర్గంలో గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ఏలాంటి ఉపయోగం లేకున్నా అనేక విధాలుగా ఈ ప్రాంత ప్రజలు, రైతులు నష్టపోతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో న్యాయం చేసేవిధంగా తమ కార్యచరణ ఉంటుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అదేవిధంగా చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను కూడ ప్రారంభించుకుని పూర్తిచేస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించినప్పటినుండి మంథని మండలం ఆరెంద, వెంకటాపూర్, మల్లారం తదితర గ్రామాలకు చెందిన వందల ఎకరాలు ముంపునకు గుర వుతున్నాయని తమకు న్యాయం చేయాలని అనేకసార్లు గత ప్రభుత్వానికి విన్నవించుకున్నా పట్టించుకోలేదని మంథని సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్ తెలిపారు. మంత్రి, తమ నాయకుడు శ్రీధర్‌బాబు ద్వారా నిర్వాసిత రైతాంగానికి న్యాయం జరుగుతుందని రైతుల్లో నమ్మకం ఉందన్నారు.

# జెబిఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సజ్జనార్

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలుపై పరిశీలన

**హైదరాబాద్/కంటోన్మెంట్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్)ను సోమవారం టీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఆర్టీసీ బస్సుల్లో మహిళ ఉచిత ప్రయాణ పథకం మహాలక్ష్మి అమలపై క్షేత్ర స్థాయి పరిశీలన జరిపారు. జేబీఎస్ ప్రజ్ఞాపూర్, జేబీఎస్ జనగామకు వెళ్లే పల్లెవెలుగు బస్సుల్లో బాన్సువాడకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులో ఉన్న మహిళా ప్రయాణి కులతో మాట్లాడారు. అనంతరం ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకానికి విశేష స్పందన వస్తోందన్నారు. మహిళలకు ప్రయాణ ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ పథకాన్ని మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్లు ఉపయోగిం చుకో వాలని సూచించారు. ఈ గొప్ప కార్యక్రమంలో భాగస్వామిగా చేసినందుకు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసిందనీ, ఉచిత బస్ ప్రయాణ స్కీమ్‌కు సంబంధించిన మార్గ దర్శకాలను విడుదల చేసి వాటిపై 40 వేల మంది సిబ్బందికి అవగాహన కలిగించామని గుర్తు చేశారు. ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రవేశపెట్టగానే రద్దీ పెరిగిందనీ, అందుకు అనుగుణంగా బస్సులను నడిపేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులు కొంత సమయం పాటించి సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా చిన్నపాటి పొరపాట్లు జరిగితే ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకుని రావాలనీ, వాటిని వెంటనే సరిదిదుకునేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



సికిందరాబాద్ జెబిఎస్‌లో ఉచిత బస్సుప్రయాణం ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకుంటున్న ఎండి సజ్జనార్

**బస్సులో ప్రయాణం చేసిన సజ్జనార్..**

= జెబిఎస్ నుంచి రామాంతపూర్‌కు వెళ్లే 18వి బస్సులో ఎండి సజ్జనార్ బస్ ఎక్కి సికింద రాబాద్ బస్‌స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడుతూ వివరాలు తెలుసుకొని సికిందరాబాద్ స్టేషన్ వరకు ప్రయాణించి మహిళా ప్రయాణికులకు జీరో టికెట్‌ను అందజేశారు.



## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమో క్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవు తుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధను ర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవ చనంతో ఆలయ అర్చకులు,జీయంగార్లు మేల్కొ లపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహి స్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయ నున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీ బిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## భక్తులకు నాణ్యమైన లడ్డూలు

### టిటిడి దిట్టం ప్రకారమే ముడిపదార్థాలు వినియోగం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ కొండల రాయుడు దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు నాణ్యతగా, రుచిక రంగా తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారిస్తోంది. లడ్డూల నాణ్యతపై ఇప్పటికే భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రసాదాల తయారీ పోటులో వైష్ణవ బ్రాహ్మ ణులు ఎంతో భక్తితో,పవిత్రంగా విధులు నిర్వహి స్తున్నారు. టిటిడి నిర్ణయించిన దిట్టం ప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నారు.

లడ్డూతయారీలో కీలకమైన బూంది తయారు పోటులో వినియోగిస్తున్న పదార్థాలను తనిఖీ చేస్తున్నారు. కలకండ, ఎండుద్రాక్ష,యాలకులు, జీడిపప్పు వినియోగం దిట్టం ప్రకరామే ఉండేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ 4లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు నుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతు న్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది.ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కొనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నా యంపై టిటిడి అధికారులు కూడా దృష్టి పెట్టారు. ప్రతినెలా కోటి లడ్డూలఅమ్మకాలు జరుగు తున్నాయి. తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు) తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు.

# బిఆర్ఎస్ పాలనలో 70 యేళ్ల ఆర్థిక వెనుకబాటులో రాష్ట్రం

రాష్ట్రంలోని 'ప్రజాప్రభుత్వం'లో ప్రజలే పాలకులు

నాటి నేటి ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం విడుదల చేస్తాం

14 నుండి జరిగే శాసనసభ సమావేశాలు

'ప్రజాదర్బార్'లు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తాం

**మధిర, డిసెంబరు 11, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్న తరువాత వ్యవస్థీకృతమైన సమాజాన్ని బిఆర్ఎస్‌ప్రభుత్వం నిర్వీర్యం చేసి డెబ్బై ఏళ్ళ కింద ఉన్న ఆర్థిక అసమానతలు కలిగిన ఫ్యూడల్ సమాజాన్ని నిర్మిం చిందని రాష్ట్ర డిప్యూటీ సిఎం,ఆర్థిక విద్యుత్‌శాఖల మంత్రి భట్టివిక్రమార్క మల్లు అన్నారు. సోమవారం మధిరలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నీళ్ళు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం పోరాడి రాష్ట్రాన్ని ఏర్పాటుచేసుకున్నామని, పదేళ్ళ బిఆర్ఎస్‌ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకపోగా ఉన్న స్వేచ్ఛను కూడా హరించిందని అన్నారు. అలాగే వనరుల దుర్వినియోగం,పాలన అస్తవ్యస్థం, సంపదదోపిడికి గురికావడం, సంస్థలు వ్యవస్థలు నిర్వీర్యం, విచ్ఛిన్నం అయ్యాయన్నారు. చారిత్రాత్మకమైన ప్రజల తీర్పు తరువాత ప్రజాప్రభుత్వం ఏర్పాటు జరిగిందని, ఈక్రమంలో దేవాలయంగా భావించే అసెంబ్లీలో ఈనెల 14నుండి శాసనసభ సమావేశాలు జరుగనున్నాయన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు,2023కు ముందు వరకు ఉన్న ఆర్థిక పరిస్థితులపై అన్నివిభాగాలకు చెందిన వివరాలతో శ్వేతపత్రాన్ని విడుదల చేయనున్నామన్నారు.పదేళ్ళకాలంగా రాష్ట్రంలో జరిగిన కుట్రపూరిత పాలనకు చరమగీతం పాడుతున్నామన్నారు. రాష్ట్రంలో పనిచేసే ఛీఫ్‌సెక్రెటరీ,డిజిపి స్థాయి అధికారులతో మొదలుకుని గ్రామస్థాయి అధికారి వరకు ప్రజలకోసం పనిచేసేవిధంగా ప్రతివ్యవస్థ, ప్రతికార్యాలయం తనకోసమే ఉందన్న నమ్మకాన్ని కల్పించడమే లక్ష్యంగా పనిచేయడమే తమప్రభుత్వం ముందున్న కర్తవ్యమన్నారు. గతప్రభుత్వం తూతూమంత్రంగా జవాబుదారి తనం లేకుండా గ్రీవెన్స్‌లను నిర్వహించిందని,ప్రజల సమస్యలపై చిన్నచూపు చూసిం దన్నారు. కానితమ ప్రభుత్వం ప్రజాప్రభుత్వంగా ప్రజలకు జవాబుదారితనంతో పనిచేయను న్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్‌లు జిల్లాకేంద్రాలతో పాటు మండలకేంద్రాలలో కొనసాగుతాయని, పారదర్శకమైన రీతిలో బాధ్యతతో జవాబుదారితనంతో సమస్యలను పరిష్కరించను న్నామన్నారు.

**'ఇందిరమ్మ డెయిరీ'తో మహిళాసాధికారతపై దృష్టి**

**మధిర ప్రజలకు ధన్యవాదాలు**

మహిళాసాధికారతే లక్ష్యంగా నియోజకవర్గంలో 2013లో ప్రారంభానికి ప్రతిపాదనలు చేసిన 'ఇందిరమ్మ డైరీ' ప్రాజెక్టును తిరిగి ప్రారంభించేదిశగా చర్యలుచేపడుతున్నట్లు డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్రమార్క తెలిపారు. సోమవారం తన క్యాంపు కార్యాలయంలో డిఆర్‌డిఓ పిడి విద్యాచందనతో పాటు,ఐకెపి అధికారులతో ఆయన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సొసైటీలో నియోజకవర్గ పరిధిలోని డ్వాక్రాసంఘాల మహిళలు53వేల మంది సభ్యులుగా



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి భట్టివిక్రమార్క

ఇందిరమ్మడైరీ ఇండస్ట్రీయల్ కో-ఆపరేటివ్‌సొసైటీని ఏర్పాటుచేసి పరిశ్రమ ఏర్పాటుకు గాను బోనకల్ మండల కేంద్రంలో భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం ఈప్రాజెక్టును కాగితాలకే పరిమితం చేసిందన్నారు. ఈప్రాజెక్టును తిరిగి ప్రారంభించడం జరుగుతుందని, తద్వారా ఈప్రాంతం పాడిపరిశ్రమతో పాటు అనుబంధ వ్యవసాయరంగాన్ని బలోపేతం చేసేదిగా మారనున్నదన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంభన చేకూరడం ద్వారా ఆయా కుటుంబాల్లో ఆర్థిక భరోసాతో అసమానలతలు దూరమవడం జరుగుతుందన్నారు. వ్యవసాయాధారిత ప్రాంతంగా ఉన్న మధిరలో ఈప్రాజెక్టు పూర్తయితే నిత్యం 4లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతుందన్నారు. మండలాన్ని నాలుగుబ్లాక్‌లుగా విభజించి గడ్డికటింగ్‌యంత్రాలు, దాణమిక్సింగ్‌యూనిట్లను నిరుద్యోగయువతకు రుణాలను మంజూరుచేయించడంద్వారా సమకూర్చడం జరుగుతుందన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ



## నదుల్లో పుణ్యస్నానాలు.. శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు,నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి.దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెల కొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహి ళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలిం గాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు,నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉండే పర్వతశ్రేణులపై వెంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. గుడిమెట్ల, రామన్నపేట, కానరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు.ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటిలోను మహిళా భక్తులు వేకువ జామునే ఆలయానికి తరలివెళ్ళి ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపారాధనలు చేసారు.పలు జిల్లాల్లోని పట్టణాల్లోని శైవాలయాల్లో జ్వాలతోరణం,కోటి లింగార్చాన కార్యక్రమాలు నిర్వహించారు.పలు పట్ట ణాలు,నగరాల్లో అద్భుతంగా లక్షదీపార్చన కార్య క్రమాలను ప్రత్యేక ప్రాంగణాల్లో నిర్వహించారు.

# భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్‌ఎసి సభ్యుడు రాధాకృష్ణకు ఛైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నై నగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలం దించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయం త్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ ఛైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నం. 18/TS/EE/R&B/KGM/2023-2024 తేది: 06.12.2023
క్ర.సం. 1,2,3. పనుల సంఖ్య (03) మొత్తం ECV : రూ.లక్షలలో : 32.40. బిడ్ దాఖలుకు చివరి తేదీ, సమయం : 20.12.2023 మ.2.30గం. తెరచు తేది: 20.12.2023 సా.4.00గం. ఫోన్ నం. 08744-242779. తదుపరి వివరాలకు www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/-. జిల్లా (R&B) అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), స్పెషల్ డివిజన్, కొత్తగూడెం.
DIPR.No.2222-DP/CL/Advt/1/2023-24 తేదీ: 11.12.2023

వార్త

ఇతరుల మాటలను శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!


జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. అంతేకాదు జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసం కాదు.ప్రజారోగ్యంపై దాడిచేస్తున్న విషజ్వరాలు,గుండె, కేన్సర్, తదితర ప్రాణాంతక జబ్బులతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అల్లాడుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తుండగా కోట్లాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. అయితే అందరికీ ఆర్యోగం అనేది ఇప్పటికీ అందుబాటులోకి రాలేదనే చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా,వెచ్చిస్తున్నా ఇంకా లక్ష్యానికి కనుచూపుమేరలో కూడా చేరుకోలేదు. మొన్న కరోనా రక్కసి విజృంభణతో దేశంలో కోట్లాదిమంది ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో, మనవైద్య ఆరోగ్య వ్యవస్థ డొల్లతనం తేటతెల్లమైంది. ఆ అనుభవాల దృష్టితోనైనా పాలకులు వైద్యరంగానికి అవసరం మేరకు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికీ అవసరం మేరకు సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ అందుబాటులోకి తీసుకురాలేదనేది వాస్తవం.వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలక వర్గాలు విఫలమవుతున్నాయి. సాధారణ ప్రజల కన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారు, మద్యం సేవించేవారు ఇలాంటి వ్యాధులకు అధికశాతం గురవుతున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా మద్యం కంటే ధూమపానంతోనే అధికశాతం ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కేవలం పొగతాగడం వల్ల యేటా దాదాపు ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.పొగతాగేవారే కాదు. వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా మరో ఇరవై లక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల కేన్సర్ వంటిరోగాలు విజృంభించిపోతున్నాయి. ప్రజల అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాలు సమగ్రమైన అధ్యయనం చేసి చట్టాలవల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు.అసలు ఈచట్టంపై సమగ్ర అధ్యయనం, పరిశీలన అనంతరమే విడుదల చేశారా?అనే విషయంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం సమస్యపెరిగిపోతున్నది.దాదాపు 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నట్లు అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలుతాగేవారే ఎక్కువమంది ఉన్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై,ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయస్సులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం.ఒక్క భారత్‌లోనే మరోపదేళ్ల నాటికి యేటా ఇరవైఐదు లక్షల మందికిపైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్ పొగలో నాలుగువేల ఐదు వందల ప్రమాదకరమైన విషవాయువులున్నాయని గుర్తించారు.ఇవిఅనేక రోగాలకు కారణాలవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వం ఏనాడో పొగాను పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోలేదు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పోతున్నామనిఅప్పట్లోనే ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేనివాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీవినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం, బీడీ ఆకుల కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా విరమించుకోవాల్సి వచ్చింది.దీనికితోడు పొగాకుపై ఆధారపడి లక్షలాదిమంది రైతులు సాగుచేస్తున్నారు. ఈ కుటుంబాలను వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయి.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనంఉండదు.అమలుచేయలేని,ఆచరణసాధ్యంకానీ చట్టాలుచేస్తే నవ్వులపాలవుతారు.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.



బాబాసాహెబ్

మన అదృష్ట. దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.



సర్.డబ్ల్యు.ర్యాలీ

## ప్రజావాక్కు



### ప్రజాదర్బార్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదర్బార్ జరపడం శుభపరిణామం.కానీరాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం నామ మాత్రంగా జరుగుతున్నది. ఫిర్యాదులు ఇవ్వడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం కూడాఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలలు గడిచినా ఫిర్యాదులు చూడడం లేదు.కావున కొత్తగా వచ్చినప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చూపిస్తే, ప్రజలు ప్రజాదర్బార్‌కి హైదరాబాద్ రావాల్సినపని ఉండదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 'పిజిపోర్టల్.గవర్నమెంట్.ఇన్'చాలా బాగుంది ఫిర్యాదులు ఇవ్వడానికి, పరిష్కారం కూడా 30 రోజులలో వస్తుంది. ఈ విధంగా ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారం డెవలప్ చేయాలి.

-సునీల్ కుర్రే, భూపాలపల్లిజిల్లా

### కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేకరకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేకఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీఉండదు. ముఖ్యంగా కేన్సర్ బారిన పడిన వ్యక్తులు కేన్సర్‌వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగుపరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం, వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన కేన్సర్ డూప్లికేట్ మందులు పట్టుబడితే దేశవ్యా ప్తంగా ఈ దందా ఎంతగా విస్తరించి ఉంటుందో.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బడులకు ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ చర్యలతో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపచేస్తే ఇంకా బాగుంటుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ఎంపీ బహిష్కరణ

తృణమూల్ ఎంపి మొహువా మొయిత్రీని లోక్‌సభ అనైతిక వర్తనం,ధిక్కారంప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం ఇది తనచర్యకు సరైనశిక్షగా భావిస్తుండగా,ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈవిషయంలో జరిగిన నేరాని కన్నా శిక్ష మరీకఠినం అనిపిస్తుంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టుఆరోపించబడ్డ పార్లమెంటు నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిదిపార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది సభ్యులుగా అనైతికవర్తనం.ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తనవ్యక్తిగత ఖాతాపాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్‌సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కారచర్యగా నేరారోపణ. అలా చేయడం మామూలేనంటూ, అయినా అది ధిక్కారచర్యగా నిబంధనల్లో రాసిలేదన్నది ఆమె వాదన. ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకొని,వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా నైతికంగా ప్రవర్తించడం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

భారతదేశానికిస్వాతంత్య్రంవచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినది. వికలాంగుల చట్టం 2016 వచ్చి ఏడు సంవత్సరాలు పూర్తి అయినది. గ్రామపంచాయతీ నుండి పార్ల మెంటు స్థాయి వరకు వికలాంగులు ఓటు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారు.కానీ ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసేవారుగా మారడానికిగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. వికలాంగులు శారీరకంగా వివిధ రకాలైన వైకల్యం కలిగి ఉన్నారు. కానీ వివిధ రంగాల్లో ప్రతిభ కృషి పట్టుదల నైపుణ్యం కలిగిన వికలాంగులు కూడా ఉన్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### మనుషులలో మార్పు రావాలి

ఈగోమనిషిని నిలువునా దహించి వేస్తోంది. అహంను, అడ్డుపెట్టుకొని ఎన్నో యుద్ధాలు జరిగాయి. కారణం లేకుండా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఒక మెట్టుదిగరు, ఒక మెట్టు ఎక్కరు. పంతానికే పెద్దపీట వేస్తూ ముందుకు దూకుతారు. తరువాత పరిణామాలగురించి పట్టించుకోరు. ప్రపంచమంతా వ్యాపించిన ఈగోను మానవుడు అదుపులో పెట్టుకుంటే శాంతికి మారుపేరుగా గుర్తింపు పొందగలడు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో 'మహాలక్ష్మి' సిరులిస్తుందా?

**సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.**

డి.జె.మోహన్‌రావు

వ్యవసాయ కార్యకలాపాలు క్షీణిస్తున్నందున గ్రామీణ మహిళలకు ఉద్యోగ అవకాశాల కొరత కొనసాగుతోంది. నిరుపేద ప్రజలలో సాధారణమైన కుటుంబంలో ఆర్థికసంక్షోభం ఉంటే మహిళలే మొదట ప్రభావితమవుతారు. తెలంగాణలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అనేదిచాలా ఉపయుక్తకరమైన ఆలోచన. చాలా మంది అనుకుంటున్నట్లు అది ఓట్లకోసం ప్రవేశపెట్టిన పథకంకాదు. ఈపథకం వలన మహిళల సాధికారత పెరుగుతుంది.ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు.దాని అమలుకు సంబంధించి అనేకట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించబడ్డాయి. ప్రపంచ దేశాలలో మొట్టమొదటిసారిగా అన్ని ప్రజారవాణాను ఉచితంగాఉపయోగించే విధానాన్ని 29ఫిబ్రవరి2020న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 1అక్టోబరు 2022న ప్రవేశపెట్టింది. 4,20,000కంటే ఎక్కువమంది జనాభాకలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే అనేక మధ్యస్థ జనాభా కలిగిన యూరోపియన్ నగరాలలో, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు తమ ప్రజారవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లో ఛార్జీలు రద్దు చేయబడ్డాయి.అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరంలో శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ సెప్టెంబర్ 2022 నుండి చాలా లోకల్, అంతరనగర రవాణా వ్యవస్థలలో 18యేళ్లు లేదాఅంతకంటే తక్కువ వయస్సుగల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇక మనదేశంలో చూస్తే మహిళలకు ఉచితబస్సుప్రయాణాలకోసం పథకాన్ని 3జూన్ 2019న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు. దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచితప్రయాణాన్ని అమలుచేసింది. 2021న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ ప్రభుత్వబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో (నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో) విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్లకు ఉచిత బస్సుప్రయాణాన్ని అందించేశక్తి అని పిలువబడే పథకం జూన్ 11,2023న ప్రారంభించబడింది.ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైనవర్గాలు సంతోషంతో స్వాగతించాయి.దీనివలన అనేక ఉపయోగాలున్నాయి. వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు,తక్కువ సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇదివారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్య పరిమితం చేస్తుంది.ఛార్జీల రహితబస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలుఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధికొరకు వెళ్లడం వలన ఇంతకుముందు వారు పొందుతున్న వేతనాలకంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేసుకోగలుగు




తారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమికఖర్చులకు దానిని ఉపయోగించుకుంటారు. ఇంతకు ముందు తమపని ప్రదేశానికివెళ్లి తిరిగి వచ్చే మహిళలు ఇప్పుడు బస్సులో ప్రయాణించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు.ఛార్జీరహిత బస్సు ప్రయాణం ఈ మహిళలు ఎంచుకంటే వారి సమయాన్ని మరింత ఉత్పాదకంగా గడపడానికి శక్తినిస్తుంది. నగరాలలోని కళాశాలల సొంత బస్సుల ఛార్జీలమోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమవిద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచితప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్యసేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యేఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి.కాబట్టి ఈ పథకం ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యం, మెరుగైన స్థితిని పొందవచ్చు. ఢిల్లీలో ఛార్జీలు లేని బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత,ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించడం కంటే ప్రభుత్వబస్సుల్లో ప్రయాణించడం సురక్షితంగా మారిందని,మహిళా ప్రయాణీకులసంఖ్య పెరగడంతో సాధారణ వేధింపుల సంఘటనలు తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ మంది మహిళలతో ఉన్నప్పుడు సుఖంగా భద్రత ఉంటుంది. ఇది మహిళలకు ఎక్కువ భద్రతకు దారి తీస్తుంది. వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సుప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు.కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది. కొంత మంది రాజకీయాలు చేయాలని ఈపథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. పరిష్కారాలు వాళ్లని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధికరద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది.దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీనికోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్ ఏర్పాటు చేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.బస్‌డ్రైవర్లు,కండక్టర్లు,సెక్యూరిటీగార్డులు, టికెట్ కలెక్టర్లు, మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళలు వాళ్ల ఫీడ్ బ్యాక్, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పరిశోధనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈపథకం మహిళలు, ట్రాన్స్‌జండర్లకు ఉచిత బస్సుప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం. •

# ఎస్సీవర్గీకరణపై కేంద్రం హామీ అమలయ్యేనా?


బూర్గుల నాగేందర్

ఎస్సీ,ఎబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై మూడు దశాబ్దాలు అవుతుంది. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994లో 20 మంది మాదిగ యువకులతో వ్యవస్థాపక అధ్యక్షులుగా మందకృష్ణ మాదిగ నాయకత్వన ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుంది. తూర్పున పొడుస్తున్న సూర్యునివలె మాదిగ పల్లెలకు, అణగారిన వర్గాల పల్లెల్లో వెలుగులు నింపడానికి రాజ్యాంగపరంగా రావలసిన హక్కులు సాధించుకునే దిశగా మాదిగ డప్పుపై చిర్రా చిటికెన పుల్లతో దరువేస్తూ దండోరా మోగిస్తూ దళిత ఉద్యమం తనప్రస్తానాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీలను కూడగట్టుకొని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీల మద్దతును కూడగడుతూ పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసేలా పోరాటాలు కొనసాగిస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం శక్తివంతమైన ఉద్యమంగా గ్రహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు తమ పబ్బం గడుపుకున్నారే తప్ప దళితుల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించలేకపోయారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతుంది. 2011జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ జనాభా 1,38,78,078 ఉండగా వీరిలో మాదిగలు 67,02,609 మందికాక మాలలు 55,70,244 మంది ఉన్నారు. అంటే మాలల కంటే మాదిగలు ఉమ్మడి రాష్ట్రంలో 11లక్షల మంది ఎక్కువగా ఉన్నారనేది అక్షర సత్యం. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటాలను పరిగణనలోకి తీసుకున్న పాలకులు 1997లో న్యాయమూర్తి రామచంద్రరాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 15శాతం ఎస్సీ కోటాను విభజిస్తూ జీవోను విడుదల చేసింది.'ఎ' గ్రూపులో రెల్లి దానిఅనుబంధ కులాలుసహా మొత్తం 12కులాలను కలుపుతూ వారికి ఒకశాతం కోట ఇవ్వగా, 'బి' గ్రూపులో మాదిగ దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ ఏడుశాతం కోటాలను కేటాయించింది. 'సి' గ్రూపులో మాల దానిఉపకులాలు 25కులాలను చేరుస్తూ ఆరు శాతం కోటా కేటాయించగా 'డి'గ్రూపులో అది ఆంధ్రులతో పాటు నాలుగు కులాలనుచేర్చి ఒకశాతం కోటాను నిర్ణయించారు. దీనిపై అప్పట్లో మాలమహానాడు కోర్టుకు వెళ్లింది. ఈ జీవో రాష్ట్రప్రభుత్వ అధికార పరిమితికి మించిందని,రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత రెండువేల సంవత్సరంలో తిరిగి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అప్పటి ఎపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.అప్పట్లోనే ఎస్సీలను ఎబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ జనాభా నిష్పత్తి ప్రకారం ఆ కులాలకు కోటాలను నిర్ణయించారు. కానీ 2004 నవంబరులో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. 2004సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ విషయంపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించారు. దీనికి ప్రతిస్పందనగా ఆనాడు సామాజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2008లో మంత్రి మీరా కుమార్‌కు కమిషన్ నివేదిక సమర్పించింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరించాలని ఆర్టికల్ 3వ క్లాజును చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసినపక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని ఉషామెహ్రా కమిషన్‌సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నివేదికను సీరియస్‌గా తీసుకోకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. అనంతరం 2014ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100రోజుల్లోనే ఎస్సీవర్గీకణ చేస్తామని బిజెపి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది.వర్గీకరణ విషయంలోఅప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఫలితం లేకుండాపోయింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరై వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కమిటీని వేస్తున్నామని ప్రకటించి ఎస్సీ కులాల్లో ఆశలు రేపారు.తాను ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న కృష్ణ మాదిగ సహచరుడిగా వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకుంటానని ప్రసంగించిన ప్రధానిమాటలు మరింతఆసక్తినిరేపాయి. జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా ప్రధాని హామీమాట నిలుపుకుంటారా?ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం తీసు కుంటున్న విధానాలపై ఎస్సీ కులాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. •

# సైబర్ నేరాలను అధిగమించడం ఎలా?

మోటె చిరంజీవి

రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పెరుగుదలతోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. గతంలో డబ్బులు దోచుకుని వెళ్లేవారు. ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లులు చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒక రకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తున్నారు. విద్యావంతులు కూడా వీరివలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100 శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడడమే ఉత్తమమైన మార్గం. సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఆర్థిక నేరాల్లోనూ రాష్ట్రం ముందుందని జాతీయ నేరాల నమోదు సంస్థ నివేదిక విడుదల చేసింది. 2022లో దేశంలో నమోదైన నేరాలకు సంబంధించిన నివేదికను ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. తెలంగాణతోసహా మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేరాల రేటు జాతీయ సగటు 66.4శాతం కంటే ఎక్కువగా నమోదైందని తెలిసింది. వీటిలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా హర్యానా, 118.7శాతం,తెలంగాణ 117 శాతం, రాజస్థాన్ 115.1 శాతం,ఒడిశా 103శాతం, ఆంధ్రప్రదేశ్ 96.2శాతం, అండమాన్,నికోబార్ 93.7శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా కేరళ 82శాతం,అసొం 81శాతం, మధ్యప్రదేశ్ 78.8శాతం, ఉత్తరాఖండ్ 77శాతం, మహారాష్ట్ర 75.1 శాతం,పశ్చిమబెంగాల్ 71.8 శాతంలో ఉన్నాయి. భారతదేశంలో సైబర్ నేరాలు ఏవిధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిచేస్తున్నాయి. జాతీయ నేర గణాంకసంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటియాక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క యేడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్)



ప్రకారం2011లో 422 సైబర్ నేరాలునమోదైతే, 2012లో 601 సైబర్ నేరకేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క యేడాది వ్యవధిలో 42.4శాతం పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం 2021-22లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75 శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది.33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరుచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత వికాసం 2013ను రూపొందించి విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్దిదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను,ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.సాంకేతికశిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ 1930 నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియచేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి ఇచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు.అవసరం లేని సమయంలో ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసి పెట్టుకోవడం మంచిది. సామాజి మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోవడమే మంచిది. గోప్యత పాటించాలి. •

# క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు
# కేబినెట్ ఆమోదం



## నేడు లోక్‌సభకు రానున్న బిల్లులు
### వచ్చే వారం రాజ్యసభలో ప్రవేశపెట్టేందుకు నిర్ణయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే హోంశాఖ స్థాయీసంఘం చేసిన రెండు సిఫార సులకు మాత్రం ఆమోదం తెలపలేదు. ప్రస్తుతం ఉన్న సవరణ బిల్లులతో యధావిధిగా ముందుకు పోవచ్చని హోంమంత్రి అమిత్‌షాకు అనుమతి నిచ్చింది. వ్యభిచారం, హోమోసెక్సువల్ సెక్స్‌లపై స్థాయీ సంఘం చేసిన సిఫారసులకు అటుప్రధాన మంత్రి మోడీ, ఇటు కేంద్ర కేబినెట్ రెండూ కూడా ఆమోదంతెలపలేదు. వ్యభిచారంశిక్షార్హమైన నేరంగా భారతీయ న్యాయసంహిత బిల్లులో పొందు పరచాలని యధావిధిగా కొనసాగించాలని స్థాయీ సంఘం సూచించింది. అయితే ఈ బిల్లులో ఈ అంశాన్ని సుప్రీంకోర్టు 2018లోనే కొట్టివేసింది. మహిళల పట్ల వివక్ష చూపించినట్లుగా ఉందని, లింగవివక్షవైపు దారితీస్తుందని, మహిళలను కించ పరిచినట్లుగా ఉందని ఈక్లాజ్‌ను తొలగించింది. అలాగే స్థాయీ సంఘం మరో సిఫారసు కూడా చేసింది. చట్టసమ్మతంకాని ధోరణులు ఐపిసిలోని సెక్షన్ 377ప్రకారం శిక్షార్హమైన నేరంగా పరిగణిం చాలని సూచించింది. అయితే సుప్రీంకోర్టు హోమో సెక్సువల్ సెక్స్‌ను నేరంగా పరిగణించకూడదని ఈ క్లాజ్‌ను తొలగించింది.

ఇద్దరు వయోజనుల పరస్పర అంగీకారంతో జరిగే ప్రక్రియ అని సూచించింది. అయితే స్థాయీ సంఘం మాత్రం పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌లలో ఈ వైఖరికి పాల్పడితే శిక్షార్హమైన నేరంగా పరిగణించాలని సూచించింది. ప్రధాని కార్యాలయంతోపాటు ప్రధాని, కేబినెట్ ఈసిఫార సుకు అంగీకరించలేదు. అందువల్ల ఐపిసి సెక్షన్ 377ను తొలగించాల్సి వచ్చింది. ఇక వ్యభిచారం లేదా శృంగారం అన్న పదంపై సుప్రీంకోర్టు గతంలోనే తీర్పులు ఇచ్చింది. భార్యను భర్త తన సంపదగా భావిస్తారని, మహిళల స్వయం సంపత్తి, ఆత్మగౌరవాన్ని కాదని శిక్షార్హంగా చూపించలేమని గతంలోనే వెల్లడించింది.

అయితే వివాహం అనేది ఎంతో పవిత్రమైనదని, భారతీయ సమాజ సాంప్ర దాయాలను పరిరక్షిం చేందుకు లింగవివక్షను పారద్రోలాలని స్థాయీ సంఘం సూచించింది. ప్రధాని, ఆయన కార్యా లయం, ఇతర కేబినెట్ సభ్యులు మాత్రం ఇందుకు అంగీకరించారు. వ్యవస్థీ కృత నేరాలు, ఉగ్రవాదం వంటి వాటినిర్వచనాలపై కొన్ని సవరణలు మార్పులు కూడాచేసారు. మొత్తం ఈ మూడు బిల్లులు కూడా లోక్‌సభలో బుధవారం ప్రవేశపెడ తారని, లోక్‌సభ ఆమోదం పొందిన తర్వాత వచ్చే వారం రాజ్యసభకు వెళుతుందని తెలుస్తోంది. కొత్తక్రిమినల్ చట్టాల సవరణ బిల్లులపై ఎంతో వివాదం నడుస్తున్నప్పటికీ ఈ బిల్లులు శీతాకాల సమావేశాల్లోనే ఆమోదింపచేసుకునేందుకు అధికార పక్షం అవిరళ కృషిచేస్తోంది.



## అలాగైతే బందీలు ప్రాణాలతో ఉండరు..
### ఇజ్రాయెల్‌కు హమాస్ హెచ్చరిక

**జెరూసలెం, డిసెంబరు 11:** గాజాలో హమాస్ మిలిటెంట్ల లక్ష్యంగా ఇజ్రాయెల్ తీవ్రంగా విరుచుకు పడుతోంది. ఉత్తర గాజాలో భూతల పోరాటం ఉద్ధృతమైంది. దక్షిణ గాజాలో బాంబుల మోత మోగుతోంది. ఖైదీల విడుదల కోసం తాము చేసిన డిమాండ్లు నెరవేరకపోతే ఇజ్రాయెల్‌కు చెందిన బందీలు సజీవంగా గాజా నుంచి బయటపడలేరని హమాస్ బెదిరింపులకు పాల్పడింది. ఈ హెచ్చ రికల తర్వాత కూడా సోమవారం ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించింది.

'మా ఖైదీల విడు దల, చర్చలులేకుండా ఇజ్రాయెల్ బందీలు సజీవంగా తమ స్వదేశానికి వెళ్లలేరు' అని హమాస్ బెదిరించింది. గాజాలో హమాస్‌చెరలో 137 మంది బందీలు ఉండగా, 7వేల మంది పాలస్తీనీయులు ఇజ్రాయెల్ జైళ్లలోఉన్నారు. అక్టో బరు 7న హమాస్ ఉగ్రదాడి అనంతరం గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. హమాస్ మిలి టెంట్లు వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపో వాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించారు. హమాస్ ముగింపుదగ్గరపడిందని ఆయన అన్నారు. ఓ వైపు కాల్పుల విరమణను చేపట్టాలని అంతర్జా తీయంగా ఒత్తిడి వస్తున్నా ఇజ్రాయెల్ విరమించడం లేదు. కాల్పుల విరమణ కోసం ఐక్యరాజ్యసమితిలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంతో ఇజ్రాయెల్ సైన్యం దాడుల్ని తీవ్రతరం చేసింది. ఈ పోరులో తీవ్రంగా ధ్వంసమైన అల్‌షిఫా ఆసుపత్రిలో ఇప్పటికీ 30వేల మంది ఆశ్రయం పొందుతున్నారని కొన్ని కథనాలు వెలువడ్డాయి. 'మా జీవితం నరకప్రాయంగా ఉంది. ఆహారం, నీరు, కరెంటు లేదు. అనారోగ్యంతో బాధపడు తోన్న చిన్నారులకు ఔషధాలు అందడం లేదు' అని ఓ వ్యక్తి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2.4 మిలియన్ల గాజా జనాభాలో 1.9 మిలియన్ల మంది తమ ఇళ్లను వదిలి పారిపోయారు. అందులో దాదాపు సగం మంది పిల్లలే ఉన్నారని ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. వారిని దక్షిణ గాజాకు వెళ్లిపొమ్మన్న ఇజ్రాయెల్, ప్రస్తుతం అక్కడ కూడా దాడులు చేస్తుండడంతో శరణార్థుల రక్షణ ప్రమా దంలో పడింది. హమాస్ ఆరోగ్య శాఖ తెలిపిన లెక్కల ప్రకారం ఈ యుద్ధంలో ఇప్పటివరకు 17,900 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు.



### టిఎంసి ఎంపి మహువా
## సుప్రీంకు అప్పీలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** టిఎంసి నేత మహువా మొయిత్రా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడంపై ఆమె సోమ వారం కోర్టులో పిటిషన్ వేశారు. ఆధారాల్లేకుండా వచ్చిన ఆరోపణలపై సరైన దర్యాప్తు చేయకుండానే తనపై చర్యలు తీసుకున్నారంటూ ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టాలని ఆమె సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. ముడుపులు తీసుకుని అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా పార్ల మెంట్‌లో ఆమె ప్రశ్నలు అడిగారంటూ అభియో గాలు వచ్చాయి.

ఆ అభియోగాలపై విచారణ జరిపిన పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ నిజమేనని నివేదిక సమర్పించగా పార్లమెంట్‌లో చర్చ జరిగిన తర్వాత లోక్‌సభ స్పీకర్ డిసెంబర్ 8వ తేదీన మహువా లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. సస్పెన్షన్ ముందు వరకు ఆమె పశ్చిమబెంగాల్‌లోని కృష్ణానగర్ ఎంపిగా ఉన్నారు. క్యాష్ ఫర్ క్వరీ కేసుకు సంబంధించిన తీర్మానానికి అనుకూలంగా సభ్యులు ఓటు వేసిన తర్వాత లోక్ సభలో హై డ్రామా నడిచింది.

ఎంపిలు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయడంతో మొయిత్రా పార్లమెంట్ నుండి బహిష్కరించబడ్డారు. అదే సమయంలో ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ విపక్ష సభ్యులు పార్లమెంట్ నుంచి వాకౌట్ చేసారు. కేసు మూలాలను తీసుకోకుండానే ఎథిక్స్ కమిటీ నన్ను ఉరి తీయాలని నిర్ణయించింది. సాక్ష్యమివ్వడానికి వ్యాపారిని పిలవడానికి అది నిరాకరించింది. ఈ కేసులో ఇప్పటికే సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ పిఇ దాఖలు చేసింది అని ఆమె వేటు సందర్భంగా వ్యాఖ్యానించారు.

## ఇక ప్రతి వారం కేంద్రపథకాల ఫీడ్‌బ్యాక్



### నమో యాప్‌పై అప్‌లోడ్ చేయాలని బిజెపి హైకమాండ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులనుంచి అభిప్రాయసేకరణ నేరుగా తీసుకో వాలని ప్రధాని మోడీ నిర్ణయించారు. ప్రతి శని వారం ప్రధానిమోడీ మన్‌కీబాత్‌తోపాటు వారి అనుభవాలను కూడా పంచుకుంటారు. బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, రాష్ట్రయూనిట్ అధ్యక్షులు, పార్టీ తరపున ఎన్నికైన ముఖ్యమంత్రులకు ఈ సమాచారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో ప్రధాని నేరుగా సంభాషిస్తారని, ఆయన మనసులోని మాటనుకూడా వారికి తెలపడంతో పాటు వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటారన్నారు. ఇందు కోసం మూడువేలకుపైగా పబ్లిసిటి కమ్ ఎన్‌రోల్ మెంట్ వ్యాన్లను దేశవ్యాప్తంగా నడిపేందుకు నిర్ణయించారు. ఈ వీడియో వ్యాన్లు ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలగురించి వివరిస్తాయి. వారినికూడా ఈ లబ్దిపొందేందుకు ఎన్‌రోల్ చేసుకోవాలని ఆహ్వానిస్తాయి. జనవరి 2024 కల్లా దేశంలోని 2.70 లక్షల గ్రామాలను కవర్‌చేయాలని లక్ష్యం విధించారు. బిజెపి నాయకులకు ఇందుకు సంబం ధించి హోర్డింగ్‌లు, పోస్టర్లు వేయడం ద్వారా భారీ ఎత్తున ఈ పథకంపై అవగాహన పెంచేందుకు కృషిచేయాలని, యాత్ర వారిప్రాంతాలకు వెళ్లేసరికి అత్యధిక సంఖ్యలో లబ్దిదారులు వచ్చేటట్లు చూడా లని బిజెపి ఆదేశించింది.

వికసిత్ భారత్ వ్యాన్‌ల ద్వారా ఇప్పటికే కోటిమందికిపైగా చేరుకున్నామని పార్టీ నాయకులు జెపి నడ్డాకు వివరించారు. ఎక్కువగ్రామీణ ప్రాంతా ల్లోనే ఈ యాత్రలు ఏర్పాటుచేయాలని సూచిం చారు. అంతేకాకుండా ప్రధానిమోడీ నమో యాప్‌ను కూడా పథకాలకు సంబంధించి వన్‌స్టాప్ షాప్‌గా మారుస్తున్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకు వికసిత్ సంకల్ప్ యాత్రను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్లి బిజెపికి మేలుజరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బిజెపి రాజ్యసభ ఎంపి అనిల్‌జైన్‌ను ఆర్ఎస్ఎస్ రాష్ట్ర యూనిట్లకు చేరువగా వెళ్లి ఆర్ఎస్ఎస్, బిజెపి కేడర్ మొత్తం నమో యాప్‌ను సద్వి నియోగంచేసుకునేలా చూడాలని కోరారు. నమో యాప్ జాతీయ కన్వీనర్ కుల్‌జీత్‌సింగ్ చాహల్ కూడా ఇందుకు సంబంధించి అనిల్‌జైన్‌తో సమ న్వయం చేసుకుంటారు. వికసిత్ సంకల్ప్ యాత్ర ద్వారా వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను అప్‌లోడ్‌చేసేందుకు నమో యాప్‌ను వినియోగంచాలని ప్రధాని సూచించారు. బిజెపి క్షేత్రస్థాయి సైనికులు కూడా ప్రధానిమోడీతో నేరుగా సంప్రదించే వీలు ఈ యాప్‌తోనే వస్తుంది.


2024 ఎన్నికల ప్రచారంతోపాటు మొత్తంపార్టీ అనుబంధ విభాగాలను అప్రమత్తంచేయడంకోసం ఇపుడు కొత్తతరహా పబ్లిసిటీ వ్యాన్‌లతో కేంద్ర ప్రభుత్వపథకాలను ప్రచారంచేయడం ప్రధాన లక్ష్యంగా బిజెపినిర్ణయించింది.

## బిజెపి దగ్గరున్న లక్షకోట్ల నల్లధనం మాటేమిటి?
### థాకరే వర్గం నేత సంజయ్‌రౌత్ సూటిప్రశ్న



**పూణె, డిసెంబరు 11:** ఇండియా కూటమి నాయ కుడివద్ద 200 కోట్లు లభ్యం అయితే భారతీయ జనతాపార్టీ వద్దఉన్న నల్లధనం సుమారు లక్ష కోట్లకుపైబడి ఉంటుందని శివసేన థాకరే వర్గంనేత సంజయ్‌రౌత్ ఆరోపించారు. ఆదాయపు పన్నుశాఖ దాడులపై ఆయన మాట్లాడుతూ ఈ దాడులను కాంగ్రెస్ రాజ్యసభ ఎంపి, ధీరజ్‌సాహు, ఆయన డిస్టిలరీ బిజినెస్‌కుసంబంధించినవని ఈ వ్యాపారం మొత్తం ఆయన సంతానంపర్యవేక్షిస్తారని అన్నారు. ఇప్పటివరకూ 335 కోట్లు లెక్కలు లేని ధనాన్ని స్వాధీనంచేసుకున్నారు. బిజెపి ఇంటిపైకప్పులపైకి ఎక్కిమరీ ధీరజ్‌సాహు కేస్‌ను అదేపనిగా ప్రచారం చేస్తోందని, అదే ఎన్సీపీ నాయకుడు ప్రఫుల్ పటేల్‌కు సంబంధించి ఉన్న 400 కోట్ల కేసు గురించి ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తాను డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్‌కు ఇదే విషయమై లేఖరాయనున్నట్లు తెలిపారు. ముఖ్య మంత్రి ఏక్‌నాథ్‌షిండేకు వ్యతిరేకగా దాఖలయిన అనర్హత పిటిషన్లపై మాట్లాడుతూ అనేకమంది థాకరేవర్గం నుంచి వీడిన ఎమ్మెల్యేలు ఏక్‌నాథ్ షిండేతోపాటు వెళ్లారని, అధికార కూటమి నేతలు ఈ శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో సొంతపార్టీవారే ప్రస్తావించాలని తపనపడుతున్నారన్నారు. ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధమని ఆయన వ్యాఖ్యానించారు. అజిత్‌పవార్, జయంత్‌పాటిల్, దిలిప్ వాల్సే పాటిల్, సునీల్ తత్కరే వంటివారు షిండే సిఎం కావడం అంగీకరించరని, మహావికాస్ అగాడిప్రభుత్వంలోనే వారు ఈ అంశాన్ని ప్రస్తా వించారని సంజయ్‌రౌత్ గుర్తుచేసారు.


## పుతిన్‌కు నెతన్యాహు ఫోన్..
### ఇరాన్‌కు సహకారంపై అసంతృప్తి



**టెల్ అవీవ్, డిసెంబరు 11:** ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై ఇజ్రాయెల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఐక్య రాజ్యసమితిలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా రష్యా ప్రతినిధులు మద్దతు తెలపడంపై నెతన్యాహు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్, హమాస్ కాల్పుల విరమణ పాటించాలని శనివారం ఐక్య రాజ్యసమితి తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానానికి రష్యా మద్దతు ఇవ్వగా, అమెరికా వీటో అధికారంతో అడ్డుకుంది. ఇరాన్‌కు రష్యా సహకారం అందించడంపై కూడా ఇజ్రాయెల్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రమాదకరమైన సహకారమని పుతిన్‌తో నెతన్యాహు చెప్పినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై పుతిన్ స్పందిస్తూ, ఇరువురి మధ్య ఉద్రిక్తతలు తగ్గించేం దుకు రష్యా అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాన్ని ఖండించి తీరాలని పుతిన్ పేర్కొన్నట్లు మాస్కో తెలిపింది. ఉగ్రవాద చర్యలను ఎదుర్కొనే క్రమంలో సామాన్య పౌరులకు ఎలాంటి హాని కలగకుండా చూడాల్సిన అవసరం ఉందని అభి ప్రాయపడింది. అంతర్జాతీయ పర్యవేక్షణ బృందం గాజాలో పర్యటించి అక్కడి పౌరులకు అందుతున్న మానవతా సాయాన్ని పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని కూడా రష్యా విదేశాంగ శాఖ అభిప్రాయ పడింది.


మరోవైపు హమాస్ ఉగ్రవాదులకు నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు చేశారు. హమాస్ ఉగ్రవాదులంతా వెంటనే ఆయుధాలు విడిచిపెట్టి లొంగిపోవాలని, పాలస్తీనియన్ గ్రూప్ ముగింపు దగ్గరపడిందని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా పదుల సంఖ్యలో హమాస్ ఉగ్రవాదులు తమ బలగాల ఎదుట లొంగిపోయినట్లు ఆయన చెప్పారు. అయితే మిలిటెంట్లు లొంగిపోయినట్లు ఇజ్రాయెల్ ఇంత వరకు సాక్ష్యం చూపెట్టలేదు. మరోవైపు తమవారు లొంగిపోయినట్లు వస్తున్న వార్తలను హమాస్ తోసిపుచ్చింది.

## రాజ్యసభలో జమ్ముకాశ్మీర్ బిల్లులు ప్రవేశపెట్టిన అమిత్‌షా



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పార్లమెంటు శీతకాల సమావేశాల్లోఎనిమిదోరోజు కీలకమైన బిల్లులు ప్రవేశపెట్టారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులు రాజ్యసభలో హోంమంత్రి అమిత్‌షా ప్రవేశపెట్టారు. అధికరణంరద్దును సవాల్‌చేస్తూ దాఖ లైన పిటిషన్లను విచారించిన సుప్రీం ధర్మా సనం కేంద్రనిర్ణయం రాజ్యాంగబద్ధమేనన్న తీర్పును వెలువరించడంతో అధికార ఎన్డీయేకు కొండంత ఊరట లభించింది. ఈ బిల్లులను రాజ్యసభలో చర్చకు ప్రవేశపెట్టి ఆమోదింపచేసుకునేందుకు అధికారపక్షం కసరత్తులు ముమ్మరంచేసింది. ఈ బిల్లులతోపాటే జలవనరుల స్థాయీ సంఘం నివే దిక, జలశక్తి గ్రాంట్ల డిమాండ్, జలవనరుల శాఖ, నదుల అభివృద్ధి, గంగా ప్రక్షాళణ కార్యాచరణ వంటివి గుమన్‌సింగ్ దామోర్‌ప్రవేశపెడతారు. ఇక జమ్ముకాశ్మీర్ బిల్లులపరంగాచూస్తే ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లతోపాటు నియామకాలు, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు, వృత్తి నైపుణ్య సంస్థల్లో నివాసాలు వంటి వాటిపై చర్చలుంటాయి. ఈ రిజర్వేషన్ల బిల్లులో రెండో సెక్షన్‌ను సవరించారు. క్షీణించిన అణగారిన వర్గాలు (సామాజికకులాలు) అన్నది చేర్చారు. ఇతర వెనుకబడిన తరగతుల కేటగిరీలో వీటినిచేర్చారు. తర్వాత జమ్ముకాశ్మీర్ పునర్వ్యవ స్థీకరణ బిల్లు చర్చకు వస్తున్నది. హోంమంత్రి రాజ్యసభలో ఈబిల్లులపై చర్చకు ప్రవేశపెట్టారు.

# భూటాన్ సరిహద్దుల్లోకి చొరబడిన చైనా




### ఓవైపు చర్చలు జరుగుతుంటే.. మరోవైపు
### గ్రామాలు, ఔట్‌పోస్టులు నిర్మాణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పొరుగు దేశాల భూభాగాలను కబ్జాచేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య. విస్తరణ కాంక్షతో రగిలిపోయే డ్రాగన్.. పక్క దేశాల ప్రాంతాలను తమవిగా చెప్పుకుంటూ జెండా పాతేయడం అలవాటుగా చేసుకుంది. భూటాన్‌తో సరిహద్దు వివాదంపై ఓవక్క చర్చలు జరుగు తుంటే.. తాజాగా, ఉత్తర భూటాన్‌లోని జకర్లుంగ్ వ్యాలీలో అనుమతి లేని నిర్మాణ కార్యకలాపాలను చైనా చేపట్టినట్టు ఉపగ్రహ ఫొటోలు బయట పెట్టాయి. అరుణాచల్‌ప్రదేశ్ నుంచి 50 కి.మీ. దూరంలో ఉన్న భూటాన్ తూర్పు సరిహద్దు.. ఈ ప్రాంతంలో చైనా చర్యలను అంగీకరించడం తప్ప థింపునకు వేరే మార్గం లేదని శాటిలైట్ ఫొటోలు సూచిస్తున్నాయి. 'ఇంతకుముందు పశువుల కాపరుల చర్యల ఆధారంగా ఒక ప్రాంతాన్ని తమదిగా చైనా వాదిం చేది.. కానీ, ఇవి మునుపెన్నడూ లేని చర్యలు.. ఏకపక్షంగా భూభాగాన్ని స్వాధీనం చేసుకుని, గ్రామాలు, సైనిక బ్యారక్‌లు, ఔట్‌పోస్టులతో స్థిర ఆవాసాలను ఏర్పాటు చేసుకుని ఆక్రమణకు పాల్ప డుతోంది' అని యూనివర్సిటీ ఆఫ్ లండన్‌లోని స్కూల్ ఆఫ్ ఓరియంటల్ అండ్ ఆఫ్రికన్ స్టడీస్ (ఎస్ఓఎఎస్) టిబెటన్ చరిత్ర నిపుణుడైన ప్రొఫెసర్ రాబర్ట్ బార్నెట్‌కి అన్నారు. 'జకర్లుంగ్ బేయుల్ ఖెంపాజోంగ్‌కు ఆనుకొని ఉంది.. ఇది భూటానీలకు ముఖ్యమైన సాంస్కృతిక, మతపరమైన ప్రాంతం. సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం తమదేనంటూ చైనా ఇటీవల వివాదాస్పద వాదన తెరపైకి తెచ్చింది.. దీనిపై ప్రతిస్పందనకు సంబంధించి కొన్ని ఎంపికలు ఉన్నాయని తెలుసు' అని ఆయన పేర్కొన్నారు.

మాక్సర్ టెక్నాలజీ నివేదికలోని శాటిలైట్ ఫొటోలు జకర్లుంగ్ లోయలో చైనా భౌతిక ఉనికిని రెండేళ్లుగా ఎలా పెంచుకుందో చూపిస్తుంది. ఈ నెల 7వ తేదీనాటి చిత్రాలు.. నివాస గృహాలుగా కనిపించే కనీసం 129 భవనాలు, కొద్ది దూరంలో ఉన్న రెండో ఎన్‌క్లేవ్‌లో నిర్మాణంలో ఉన్న కనీసం 62 భవనాలను చూపుతున్నాయి. 2021 ఆగస్టుకు ముందు అక్కడ ఎటువంటి భవనాలు లేవని గత ఫొటోలు వెల్లడించడం గమనార్హం. 'ఈ గ్రామాలు కేవలం ఔట్‌పోస్టుకావు.. చైనా ప్రాదేశిక ఆశయా లకు మద్దతు ఇచ్చే సమగ్ర పర్యావరణ వ్యవస్థను ఏర్పరుచుకునే సమగ్ర భాగాలు.. భూటాన్ ప్రకృతి స్థలాకృతి మరింత దోహదం చేస్తుందని ఈ అభి వృద్ధి కార్యకలాపాల పూర్తిస్థాయి అని నొక్కి చెబు తుంది' అని డామియన్ సైమర్ చెప్పారు. తన భూభాగంలోకి చైనా చొరబాటన్లను భూటాన్ ముగించే ప్రయత్నంలో వారితో సంబంధాలను పెంచుకున్న సమయంలో కొత్త ఫొటోలు వెలుగు లోకి వచ్చాయి. ఈ యేడాది అక్టోబరులో విదేశాంగ మంత్రి తండిదోర్జీ భూటాన్‌కు తొలిసారిగా బీజింగ్‌కు వెళ్లారు. అదే నెలలో ప్రధానమంత్రి లోటే షెరింగ్ మాట్లాడుతూ..'ఇటువైపు భూటాన్, ఆవైపు చైనాను చూడాలని మేము ఆశిస్తున్నాం.. ప్రస్తుతం అది దగ్గరగా లేదు' అని వ్యాఖ్యానించారు.

విశేషమేమిటంటే షెరింగ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. బీజింగ్, థింపు భూమార్పిడికి అంగీకరించే అవకాశాన్ని తిరస్కరించలేదు. డోక్లామ్ పీఠభూమి మరింత దక్షిణాన ఉంది. నవంబరులో భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నంగ్యేల్ వాంగ్‌చుక్ భారత్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల ఉమ్మడి ప్రకటనలో కొనసాగుతున్న సరిహద్దు చర్చల వివరాలు పేర్కొనలేదు. అయినప్పటికీ ఇరుపక్షాలు 'ద్వైపాక్షిక సహకారం, పరస్పర ప్రయోజనాల ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చలు జరిపాయి.

ఇక, 2017లో భారత్, చైనా దళాల మధ్య రెండున్నర నెలలపాటు డోక్లామ్ వద్ద ప్రతిష్టంభన కొనసాగింది. డోక్లాం త్రికూడలిలో అక్రమంగా చైనా చేపట్టిన రహదారుల నిర్మాణాన్ని భారత సైన్యం అడ్డుకుంది. ఇది ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారితీసింది.

## పంజాబ్ సరిహద్దుల్లో 95 డ్రోన్లు రికవరీ

**చండీఘర్, డిసెంబరు 11:** పంజాబ్‌ప్రాంతంనుంచి సుమారు 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు బిఎస్ఎఫ్ పశ్చిమకమాండ్ డైరెక్టర్ జనరల్ యోగేష్‌బహాదూర్ ఖురానియా వెల్లడించారు. కీలక ప్రాంతాల్లో సిబ్బందిని పెంచి నిరంతరగస్తీవల్లనే ఇది సాధ్యం అయిందన్నారు. మత్తుమాదకద్రవ్యాల స్మగ్లింగ్‌ను అరికట్టాలంటే ముందు డ్రోన్లను రికవరీచేయాలని ఆదిశగానే బిఎస్ఎఫ్ కృషిచేసిందన్నారు. పశ్చిమకమాండ్ బిఎస్ఎఫ్ సరిహద్దు నిర్వహణలో కీలకంగాపనిచేస్తోంది. కాశ్మీర్, జమ్ము, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లోని భారత్ పాకిస్థాన్ సరిహద్దును పర్యవేక్షిస్తోంది. పంజాబ్, రాజస్థాన్, జమ్ము రాష్ట్రాల్లో డ్రగ్స్ స్మగ్లింగ్‌ను అరికట్టడం సవాల్‌గా మారిందని, ముందు డ్రోన్లను రికవరీచేస్తే ఈసమస్య మూలాన్ని అరికట్టవచ్చని అందుకే డ్రోన్లను రికవరీచేసినట్లు తెలిపారు. రాష్ట్ర పోలీసులు, బిఎస్ఎఫ్ సంయుక్త ఆపరేషన్‌లో 95 డ్రోన్లను స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. ముందు ఎక్కడెక్కడ ఈ అక్రమ లావాదేవీలు జరుగుతు న్నాయో వాటన్నింటినీ గుర్తించామని, తర్వాత అటుగా నిఘా పెంచితే డ్రోన్లు పట్టుబడ్డాయని ఆయన అన్నారు. అంతకుముందు బిఎస్ఎఫ్ బృందాలు కేవలం సరిహద్దు గస్తీకి మాత్రమే నియమించడం జరిగిందని ఇపుడు డ్రోన్ల రికవరీలో కూడా కీలకంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సమగ్ర ప్రామాణిక ఆపరేషన్ వ్యవస్థతో వీటన్నింటినీ సాధించామన్నారు. సాంకేతిక, మానవనరుల వినియోగంతోడ్రోన్లు ఎక్కడినుంచి వస్తున్నాయన్నది గుర్తించి పట్టుకోగలిగామన్నారు. పెద్దడ్రోన్లు మూడు నుంచి ఐదు కిలోల డ్రగ్స్‌ను మోసు కొచ్చేవని, ఇపుడు రానురాను 500గ్రాముల బరువు మాత్రమే తీసుకొచ్చే చిన్న డ్రోన్లు కూడా వచ్చాయ న్నారు.

చిన్న డ్రోన్లు కారుచౌకగా లభిస్తాయని, అంతే కాకుండా డ్రోన్‌ను కూల్చినా తక్కువ డేమేజి అవు తుందని అందువల్లనే చిన్న డ్రోన్లను గుర్తిం చడం కూడా కష్టమేనన్నారు. సరిహద్దుగ్రామాల్లో నివసి స్తున్న రైతులను ఆయన ప్రశంసించారు. వాళ్లే మాకు కళ్లు చెవులుగా పనిచేసారన్నారు. 755 కిలోల మత్తుఉత్పత్తులు, 15 రైఫిల్స్, 38 పిస్తోళ్లు డ్రోన్లనుంచి స్వాధీనంచేసుకున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 36మంది పాకిస్థానీయులను అరెస్టు చేసామని, సరిహద్దులమీదుగా చొరబడుతున్న తొమ్మిది మందినిమట్టుబెట్టినట్లు ఆయన తెలిపారు.

# ఆర్టీసి బస్సులో ప్రయాణించిన కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి



నగరంలో ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తున్న కేంద్ర మాజీమంత్రి రేణుకాచౌదరి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు రాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి ఆర్టీసి బస్సులో ప్రయాణించారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు రోజుల క్రితం మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఉచిత ఆర్టీసి బస్సు పథకాన్ని మహిళలకు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రేణుకాచౌదరి బస్సులో ప్రయాణించారు. సోమవారం గాంధీభవన్ నుంచి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత పథకాన్ని ఆమె మహిళలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ వాళ్లని చూస్తే జాలి వేస్తోందని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ నేతలు ఇక విశ్రాంతి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. తమకు రాని ఆలోచనలు కాంగ్రెస్ పార్టీ వస్తున్నాయని బిఆర్ఎస్ నేతలు కుళ్లుకొంటున్నారన్నారు. ఉచితబస్సు వల్ల మహిళలకు, విద్యార్థినులకు ఎంతో ఉపయోగమన్నారు. ప్రభుత్వం వచ్చి రెండు రోజులు కాకముందే విమర్శలు మొదలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తుందన్నారు. ఉచితాలు ప్రజల సంక్షేమం కోసమని, దానివల్ల సోమరిపోతులు అవ్వడం ఉండదన్నారు.

# సీజన్ల వారీగా సాగు ప్రణాళికలు

## రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు

## వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో వానాకాలం, యాసంగి సాగు సీజన్ల వారీగా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సూచించారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయ శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రణాళికలకు తగినట్లుగా వివిధ పంటల సమయం, ఎరువులు, విత్తనాలు తదితర వాటికి సంబంధించి రైతుల్లో అవగాహన కల్పించి వారిని సాగుకు సమాయుత్తం చేయాలన్నారు.

ప్రధానంగా రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలను నియంత్రించడంపై దృష్టి సారించాలని చెప్పారు. పంటల సాగు విషయంలో రైతులు ఇబ్బందులు పడకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

వ్యవస్థలోను, శాఖా పరంగా ఉన్న లోపాలను సవరించుకుని, సమస్యలను అధికమించి రైతుల సంక్షేమం, వారి ఆదాయం పెంచే దిశగా చర్యలు తీసుకోవా లన్నారు. తెలంగాణలో నేల అన్ని రాకాల పంటలకు అనుకూలంగా ఉం టుందని పేర్కొన్నారు. బహుశా దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనూ ఇటు వంటి ప్రత్యేకత లేదని స్పష్టం చేశారు.

అధికారులు అందరూ సమన్వ యంతో పనిచేసి వ్యవసాయ ఉత్పత్తులను పెంచి తమ శాఖకు మంచి పేరు తేవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎంఓ కార్యదర్శి శేషాద్రి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# సొంత సంస్థ డైరెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా చలామణి

## రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 11, ప్రభాతవార్త:** తాము పనిచేస్తున్న సంస్థ డైరెక్టర్ పని నిమిత్తం అమెరికాకు వెళ్లడం అవకాశంగా తీసుకున్న ఇద్దరు ఉద్యోగులు డైరెక్టర్ సంతాన్ని పోర్టరీ చేసి తమకు తాము అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అవుతూ సంస్థను మోసం చేశారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన డైరెక్టర్ విషయం గమనించి రాయదుర్గం పోలీసులకు పిర్యాదు చేయగా, ఇద్దరు ఉద్యోగుల మీద కేసు నమోదైంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... మణికొండ చిత్రపురి కాలనీలో ఉర్విన్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఉర్విన్ ల్యాబ్స్ డైరెక్టర్ రఘు కుమారీ పనినిమిత్తం 2022 సెప్టెంబరులో అమెరికాకు వెళ్లి 2023 ఏప్రిల్‌లో తిరిగి వచ్చారు. కాగా డైరెక్టర్ రఘు కుమారీ అమెరికాలో ఉన్న సమయంలో సదరు సంస్థలో అపరేషన్స్ బాధ్యతలు నిర్వహించే స్వామీజి, రవికుమార్‌లు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసి అడిషనల్ డైరెక్టర్లుగా ఛలామణి అయ్యారు. ఈమేరకు 2022 డిసెంబరులో ఆర్‌ఓసీలో సైతం అడిషనల్ డైరెక్టర్లుగా నమోదు చేసుకున్నారు. కాగా స్వామీజి, రవికుమార్‌ల కారణంగా సంస్థకు 3కోట్ల రూపాయల నష్టం రావడంతో విచారించిన డైరెక్టర్ రఘుకుమారీ తన సంతకాన్ని పోర్జరీ చేసిన విషయం గుర్తించింది. దీంతో రాయదుర్గం పోలీసులను ఆశ్రయించి, పిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు డైరెక్టర్ రఘుకుమారీ సంతకాన్ని పోర్జరీ చేసిన స్వామీజి, రవికుమార్‌ల మీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సినీపరిశ్రమపై వారంలో నివేదిక ఇవ్వండి

## సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** తెలంగాణలో తెలుగు చలనచిత్ర పరిశ్రమపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా చిత్ర పరిశ్రమకు సంబంధించిన స్థితిగతులపై అధ్యయనంచేసి వారంలో నివేది కను సమర్పించాలని అధికారులకు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశించినట్లు తెలియవచ్చింది.

కాగా సినిమా టోగ్రఫీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయనకు చిత్ర పరిశ్ర మకు చెందిన నటులు, నిర్మాతలు, దర్శకులు ఎవరూ కనీసం శుభాకాంక్షలు కూడా తెలియలేదని మంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం దిల్ రాజు మాత్రమే శుభాకాంక్షలు తెలపగా, మిగిలిన వారెవ్వరూ తనను పట్టించు కోలేదని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

### సిఎం దృష్టికి ఫిల్మ్ ఫెస్టివల్: నిర్మాత కల్యాణ్

హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను నిర్వహించమని తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డిని కోరనున్నట్లు నిర్మాత సి కల్యాణ్ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ నూతన సీఎం రేవంత్‌రెడ్డిని సినీ పరిశ్రమ తరపున తప్పకుండా వెళ్లి కలుస్తామన్నారు. హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ జరగడం లేదని చెప్పారు.

ఈ నేపథ్యంలోనే ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించాల్సిన ఆవశ్యకత, అవసరాన్ని సీఎంకు వివరిస్తామని పేర్కొన్నారు. చిత్ర పరిశ్ర మ అభివృద్ధి కోసం కొత్త ప్రభుత్వ సహకారం అవసరమన్నారు. ఈ దిశగా అందరం కలసి కృషి చేస్తామని వెల్లడించారు.

# మేడారం జాతరకు ఘనంగా ఏర్పాట్లు

## ● గిరిజన సంక్షేమ మంత్రి సీతక్క




సోమవారం మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**హైదరాబాద్/ములుగు, డిసెంబరు 11 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలలో జరగనున్న మేడారం సమ్మక్క, సారక్క జాతరను ఘనంగా నిర్వహిం చాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క (దనసరి అనసూయ) అన్నారు. ఈ జాతరకు జాతీయ పండుగ హోదా కోసం కృషి చేస్తామని వెల్లడిం చారు. తద్వారా రాష్ట్ర నిధులకు కేంద్ర నిధులు తోడైతే మరింత ఘనంగా జరపవచ్చని పేర్కొ న్నారు. ఈ మేరకు మాసాబ్‌టాంక్ గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లా డుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, తాగునీటి లభ్యత, స్నాన ఘాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఇంత క్రితం జాతరకు రెండు నెలల ముందే జరిగి కోయ గిరిజన ఇలవేల్పుల సమ్మేళనం ఈసారి జాతర సమయంలోనే జరిగేటట్లు చూడాలని తెలిపారు. తద్వారా భక్తులకు గిరిజన సంస్కృతి, వైభవం గురించి తెలు స్తుందని చెప్పారు. వచ్చే వారం ఏటూరునాగారం లోని ఐటీడీఏ అధికారులు అందరితో సమీక్షా నిర్వహించి జాతర పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ తన తల్లివంటిదని, ఈ శాఖ ఉద్యోగులు తనను సోదరిలా భావించి తమ సమస్యలను ఎప్పుడైనా చెప్పుకోవచ్చునని భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ సమా వేశంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్‌చోంగ్తు, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూసమస్యలకు పరిష్కారం

## నవీన్‌మిట్టల్‌తో డిప్యూటీ కలెక్టర్ల సంఘం భేటీ

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** రెవెన్యూ శాఖ బలోపేతంతోనే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనీ డిప్యూటీ కలెక్టర్ల సంఘం నేతలు పేర్కొన్నారు. ఈ శాఖ పటిష్టంగా అమలైతే రైతులు, ప్రజల ఇబ్బందులు తీరతాయాన్నరు. ఈమేరకు సోమవారం సంఘం నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె.రామకృష్ణ, ఎన్ఆర్ సరిత, అసోసియేట్ ప్రసిడెంట్ డి.చిన్న వెంకట స్వామి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నవీన్ మిట్టల్‌కు వివరించారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందనీ, భూ పరిపాలన వ్యవస్థను వికేంద్రీకరణ చేయాలని పేర్కొన్నారు. ప్రజలు, రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా క్షేత్ర స్థాయిలో అధికారులకు అధికారాలను కల్పించాలని కోరారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ తాము లేవనెత్తిన సమస్యల పరిష్కారంపై నవీన్ మిట్టల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రమాదేవి, విజయకుమారి, పద్మప్రియ, అర్చన, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్, నవీన్ తదిరులు పాల్గొన్నారు.

# క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యువల్ చేయకపోవడం సరికాదు

## వారం రోజుల్లో జారీ చేయండి: హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన పాస్‌పోర్టు రెన్యూవల్‌ను నిలిపివేయడం సరికాదని వారం రోజుల్లో సదరు వ్యక్తికి పాస్ పోర్టు రెన్యూవల్ చేయాలని రిజినల్ పాస్ పోర్టు అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ఉత్తర్వులు జారీ చేశారు. నగరానికి చెందిన రావికంటి వెంకటేశం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను విచారించి న్యాయమూర్తి ఈ ఉత్తర్వులు జారీ చేశారు. క్రిమినల్ కేసు ఉన్నంత మాత్రాన విదేశాలకు వెళ్లాలనే పిటిషనర్ స్వేచ్ఛను హరించడం సమంజసం కాదని తీర్పులో న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. ఈ కేసులో పిటిషనర్ తరపున న్యాయవాది పి లక్ష్మారెడ్డి వాదించారు.

# రంగారెడ్డి మదర్ డెయిరీ పాలకవర్గం రద్దు

## సహకార శాఖ కీలక నిర్ణయం

**హైదరాబాద్, డిసెంబరు 11 ప్రభాతవార్త:** నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల పరస్పర సహకార సంఘం మదర్ డెయిరీ పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సహకార శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు నెలలో డైరక్టర్ల పదవులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, వాటిని జరపకుండా పాలకవర్గం ఏకపక్షంగా వ్యవహారించిందనే ఆరోపణలు వచ్చాయి. అలాగే సహకార చట్టం ప్రకారం ప్రతీ ఏడాది సెప్టెంబరు 30 లోగా మహాజన సభను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఆడిట్ నివేదికలు వంటి కీలకమైన వాటికి ఆమోదం పొందాలి. ఇటువంటి వాటితో పాటు, ప్రధానంగా డైరక్టర్ల పదవులకు ఎన్నికలు జరపకుండా పాలకవర్గం ఉదాశీనవైఖరి అవలంబించదని దాని పరిధిలోని పలువురు పాల ఉత్పత్తిదారుల సంఘాలకు చెందిన అధ్యక్షులు సహకార శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో సహకార శాఖ ఉన్నతాధికారులు ఇబ్రహీంపట్నం సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సరస్వతిని విచారణ అధికారిగా నియమించారు. ఈ విచారణలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘానికి చట్ట విరుద్ధంగా ఎన్నికలు జరపకుండా పాలకవర్గం నిబంధనలు ఉల్లంఘునకు పాల్పడినట్లు తేల్చారు. ఈ నేపథ్యంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం పాలకవర్గాన్ని రద్దు చేస్తూ రంగారెడ్డి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్ ధాత్రిదేవి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మదర్ డెయిరీ చైర్మన్‌తో సహా మొత్తం డైరక్టర్లు తమ పదవులను కోల్పోయారు.

# 'రైతుబంధు' వేస్తాం.. 24 గంటల ఉచిత కరెంటు ఇస్తాం

## అర్టీసిని నిర్వీర్యం చేసిన గత ప్రభుత్వం

## కార్మికుల సంక్షేమం, సంస్థను పరిరక్షణే ధ్యేయం

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** గత ప్రభుత్వం అర్టీసిని పూర్తిగా నిర్వీర్యం చేసిందని..కార్మికుల సంక్షేమాన్ని, సంస్థను పరిరక్షించడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జిల్లాలోని పార్టీ కార్యాలయంలో అయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. కార్మికుల సంక్షేమంతో పాటు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 97 డిపోలు, 42వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. ప్రతి నిత్యం 45 లక్షల మంది ప్రయాణికులు 35 లక్షల కిలోమీటర్ల మేర అర్టీసి బస్సు లు తిరుగు తున్నాయ న్నారు. బిఅర్ ఎస్ మాజీమంత్రి రైతు బంధు ఎప్పుడు వేస్తా రని ప్రశ్నిస్తు న్నారని, వారి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో డిసెంబర్ చివరి వారంలో వేసిందని తాము కూడ అటు ఇటుగా కచ్చితంగా రైతుబంధు రైతుల ఖాతాల్లో వేసి తీరుతా మన్నారు. రాష్ట్రంలోని అర్థిక పరి స్థితిని ప్రజలకు వివరి స్తామన్నారు. రైతు బంధుతో పాటుగా రైతులకు 24 గంటలు కరెంటు ఇచ్చి తీరుతామన్నారు. బీసీ బంధుపై సమీక్ష నిర్వహించి పున: పరిశీలన చేస్తామన్నారు. ప్రగతిభవన్‌కు నేరుగా వచ్చి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని తెలిపారు.



మీడియాతో మాట్లాడుతున్న రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

**గజ్వేల్ :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు రోజుల్లోనే రెండు గ్యారంటీలను అమలు చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం మంత్రి హోదాలో తొలిసారి గజ్వేల్‌కు వచ్చిన పొన్నం ప్రభాకర్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం తూంకుంట నర్సారెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ.5 లక్షలు అందిస్తామన్నారు.

# సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## జమ్ముకశ్మీర్‌లో 370 రద్దు ప్రతిష్టాత్మక నిర్ణయం

## దేశ ప్రజలు ఏకకంఠంతో స్వాగతించారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటుగా జమ్ముకశ్మీర్ లోనూ సమానమైన అభివృద్ధి జరగాలి, ప్రజలకు హక్కులు, అధికారులుండానేది మోడి సంకల్పం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాన్ని, సామాజికంగా, ఆర్థిక పరంగా, మౌలికవసతులు కల్పించి అందరికి న్యాయం జరగాలని అంబేద్కర్ రాసాసి రాజ్యాంగం అమలు కావాలని, బడుగు, బలహీన వర్గాలకు హక్కులుండాలని అన్ని వర్గాలకు దేశంలో ఇతర ప్రాంతాల్లోని ప్రజలు పొందుతున్న హక్కులు వారికి కూడా అందాలని, అన్నింటికి మించి శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని, ఉగ్రవాదం కూకటి వేళ్లతో పెకిలించాలనేది మోడి ఆలోచన అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో త్రివర్ణ పతకాం ఎగరాలంటే పోలీసుల పహార లేకుండా సాధ్యమయ్యేది కాదని, కానీ ఈ రోజు స్వచ్ఛందంగా మన దేశ జెండాలు ఎగురవేస్తున్నారన్నారు. 370 రద్దు తరువాత పాక్ ఉగ్రవాద నెట్ వర్క్ కనుమరుగు అయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తిరగాలంటే భయపడే పరిస్థితి నుంచి విదేశీ టూరిస్టులు ఎలాంటి భద్రత లేకుండా తిరుగుతున్నారన్నారు. ఇంతకంటే మంచి మార్పు ఇంకా ఏం కావాలన్నారు. అద్భుతమైన మార్పు జమ్ముకశ్మీర్‌లో కనబడుతుందన్నారు. ఈమార్పును చూసి యావత్ ప్రపంచం నివ్వెరపోతుందన్నారు. మోడి ప్రభుత్వం తీసుకున్న ఈ మార్పుతోనే ఇది సాధ్యమైందన్నారు. రాళ్లు, తుపాకులు పట్టిన కశ్మీర్ యువత చేతుల్లో కంప్యూటర్లు పెట్టి వారిలో మార్పు తీసుకురావాలన్న మోడి సంకల్పానికి సుప్రింకోర్టు సమర్థించడం సంతోషంగా ఉందన్నారు.

రాహుల్‌గాంధీ అత్యంత సన్నిహితుడు కాంగ్రెస్ ఎంపి ధీరజ్‌సాహుకు సంబంధించిన వ్యాపారాలపై ఆదాయపు పన్నుశాఖ అధికారులు చేసిన దాడుల్లో సోమవారం వరకు రూ.351కోట్లు భయటపడ్డాయన్నారు. ఇది దేశ చరిత్రలోనే ఓ సంచలనం అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమ డబ్బు పట్టుబడిన సందర్భాల్లో ఇదే ఎక్కువ అన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రకు ఆర్థిక సహాయం అందించిన వ్యక్తి సాహు అన్నారు. డబ్బులు లెక్క పెట్టేందుకు మిషన్లు పనిచేయడం లేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల కోసం వీటిని పోగేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదాయపు పన్ను శాఖ అధికారులను తాను అభినందిస్తున్నారనన్నారు. సోషల్ మీడియాలో తాను పవన్‌కళ్యాణ్‌ను ఏదో అన్నట్లు తప్పుడు ప్రచారం వస్తుందన్నారు. దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అలాంటి మాటలే జరగలేదని, ఎవరో ఏదో రాసి పెడితే ఎలా అంటూ ప్రశ్నించారు.

# ప్రజావాణిలో స్వీకరించిన వినతులను పరిష్కరిస్తాం

## హానుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-సుబేదారి:** ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం కోసం వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని సమావేశాపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 55 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ వై.వి గణేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సోమవారం హానుమకొండలో నిర్వహించిన ప్రజావాణిలో వినతులను తీసుకుంటున్న కలెక్టర్

# సెంట్రల్ స్కాలర్‌షిప్‌కు అర్హులైన విద్యార్థులు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

## ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్‌మిట్టల్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం నుంచి సెంట్రల్ సెక్టార్ స్కాలర్ షిప్ స్కీమ్ ఆఫ్ నేషనల్ స్కాలర్‌షిప్ ఆఫ్ ద మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి దరఖాస్తు చేసుకోవ డానికి అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకోవాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇందుకు సంబంధించి అర్హులైన విద్యార్థులు రాష్ట్రంలో 9068 మంది ఉన్నారని కేంద్రం తెలిపిందన్నారు. కానీ వారిలో ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంకు సంబంధించి ఇప్పటి వరకు కేవలం 3148 మంది మాత్రమే సెంట్రల్ స్కాలర్‌షిప్ కోసం తమ దరఖాస్తులను రెన్యూవల్ చేసుకున్నారని తెలిపారు. అర్హులైన మిగిలిన విద్యార్థులు ఇప్పటికీ ఎన్ఎస్‌పీ పోర్టల్‌లో తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసుకోవడానికి కేంద్ర విద్యా శాఖ అవకాశం కల్పించిందని తెలిపారు. కావున అర్హులైన విద్యార్థులు తమ రెన్యూవల్ దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలని సూచించారు.

# హామీలను నెరవేర్చని మాజీ సిఎంపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

## మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీశ్‌రావులపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి హోదాలో భద్రాచలంలో పర్యటించి ఇచ్చిన హామీలు నెరవేర్చని మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావుపై, తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక హామీలు ఇచ్చి భద్రాచలం వాసులను మోసం చేసిన హరీశ్‌రావులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని భద్రాచలం వాసి పూనెం ప్రదీప్‌కుమార్ సోమవారం భద్రాలం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. భద్రాచలం శాసనసభ నియోజకవర్గంలోని భద్రాచలం పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి హోదాలో 2016వ సంవత్సరంలో వచ్చి రామాలయ అభివృద్ధికి రూ.100 కోట్లు, అదేవిధంగా 2022వ సంవ త్సరం జూన్ 17వ తేదీన వరదల సమయంలో భద్రాచలంలో ప్రాంతం గోదావరి ముంపుకు గురికాకుండా కరకట్టల నిర్మాణం కోసం ముంపు కాలనీల పునరావాసం కోసం రూ.1000 కోట్లు తక్షణమే ఇస్తామని, వరద ముంపు నుండి భద్రాచలం రామాలయాన్ని, ఈ ప్రాంత ప్రజలను కాపాడుతానని ఇచ్చిన హామీ నెరవేర్చకుండా మోసం చేశాడని అన్నారు.

అదేవిధంగా తెలంగాణ ఉద్యమ సమయంలో భద్రాచలంలో పర్యటించిన ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే భద్రాచలం జిల్లా కేంద్రంగా చేస్తామన్నారు. ఇతర అనేక హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈ ప్రాంత గిరిజన, గిరిజనేతరులను అవమానపరిచారని అసహనం వ్యక్తం చేశారు. అదేవిధంగా డిసెంబర్ 12, 2014లో హైద్రాబాద్‌లో జరిగిన గిరిజన దస్సులో అప్పటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రతి పేద గిరిజన కుటుంబానికి మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఇవ్వడం జరుగుతుందని, 12 శాతం రిజర్వేషన్‌లను గిరిజనులకు అమలు చేస్తామని హామీ ఇచ్చారని, కానీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మా ఆదివాసీ బిడ్డలను, ఆదివాసీనైన నన్ను, మా సమాజాన్ని అవమానపరిచాడని ఆవేదన చెందారు.

భద్రాచలం ప్రాంత గిరిజన, గిరిజనేతర ప్రజలను, శ్రీసీతారామచంద్రస్వామి వారిని మోసం చేసి ఇచ్చిన హామీలను నెరవేర్చని వీరిపై తక్షణమే అట్రాసిటీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



సోమవారం నార్కోటిక్స్ కంట్రోల్‌పై సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# రాష్ట్రంలో డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు**
**నార్కోటిక్ బ్యూరోకు డైరెక్టర్‌ను నియమించండి**
**నార్కోటిక్స్ కంట్రోల్‌పై సిఎం రేవంత్ సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** రాష్ట్రంలో మాదక ద్రవ్యాల చెలామణి, వినియోగంపై ఉక్కుపాదం వేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నార్కోటిక్స్ కంట్రోల్ అంశంపై సోమవారంనాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు, వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్ బ్యూరోకు పూర్తి స్థాయి డైరెక్టర్‌ను నియమించడంతో పాటు ఈ విభాగం బలోపేతం చేయాలన్నారు. ఈ విభాగానికి కావాల్సిన నిధులు, వనరులు ఇతర సౌకర్యాలను సమకూర్చాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలను విక్రయించే, చెలామణి నిరోధానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న గ్రేహౌండ్స్, అక్టోపస్ మాదిరిగా టిఎస్ నాబ్‌ను తీర్చిదిద్దాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా రూపొందించాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన రిజల్ట్ కచ్చితంగా ఉండాలని అధికారులకు సిఎం చెప్పారు. ఈ సమీక్షా సమావేశానికి రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, ఇంటలీజెన్స్ విభాగం అడిషనల్ డీజీ శివధర్‌రెడ్డి, సిఎంఓ కార్యదర్శి శేషాద్రి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎక్సయిజ్, ప్రొహిబిషన్ శాఖ, ఔషధ నియంత్రణా మండలి, పోలీస్ శాఖకు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కేంద్రమంత్రి గడ్కరీతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ

**రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని వినతి**
**గడ్కరీ సానుకూలంగా స్పందించారు : మంత్రి కోమటిరెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 14 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలన్న తమ వినతికి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. సోమవారం ఢిల్లీలో గడ్కరీని మంత్రి కలిసి రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ సమస్యలు, జాతీయ రహదారులకు సంబంధించి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గడ్కరీని కలిసి వినతిపత్రం సమర్పించారు.
అనంతరం మీడియాతో మాట్లాడారు. రహదారుల పరంగా రాష్ట్రానికి నిధులు పెంచడం, జాతీయ రహదారులను వీలైనన్నీ పెంచాలని కోరగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని అందుకు గానూ గడ్కరీకి ధన్యవాదాలు తెలిపారు.
రాష్ట్రానికి వీలైనన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని కోమటిరెడ్డి చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సుపరిపాలనను అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**డిసెంబర్ 28న మరిన్ని గ్యారెంటీలు ...**

కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవమైన డిసెంబర్ 28 న మరిన్ని గ్యారంటీలు ప్రవేశపెడతామని కోమటిరెడ్డి వెల్లడించారు. అంతకు ముందు హైదరాబాద్‌లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. 100 రోజుల్లో ఎన్నికలకు ముందు ప్రకటించిన అన్ని గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.

## కోర్టు ఉత్తర్వుల అమలులో జాప్యం

**జడ్చర్ల సిఐకి హైకోర్టు జరిమానా**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** మెజిస్ట్రేట్ జారీ చేసిన ఉత్తర్వులు అమలు చేయడంలో జాప్యం చేసినందుకు జడ్చర్ల సర్కిల్ ఇన్ స్పెక్టర్ సిహెచ్ రమేష్ బందుకు హైకోర్టు రూ. 10 వేల జరిమానా విధించింది. ఈ జరిమానాను హైకోర్టు లీగల్ సర్విసెస్ అథారిటికి జమచేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను రెండు వారాలు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ సివి భాస్కర్ రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక కేసుకు సంబంధించి జడ్చర్లకు చెందిన ప్రతిభ అనే మహిళ కౌకుంట్ల శ్యామ్ కుమార్, వెంకటేష్ పై జడ్చర్ల పిఎస్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేయనందున కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఇద్దరిపై కేసు నమోదు చేయాలని ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులను పోలీసులు పట్టించుకోనందున ప్రతిభ హైకోర్టును అశ్రయించారు.

# దేవుడి ముసుగులో అక్రమ గంజాయి రవాణా

**స్మగ్లర్ల ఎత్తులను చిత్తు చేసిన పోలీసులు**
**రూ.1.21 కోట్ల గంజాయి స్వాధీనం**



**భద్రాచలం, ప్రభాతవార్త :** గంజాయి స్మగర్లలు పోలీసుల కళ్ళు కప్పి అక్రమంగా గంజాయిని రవాణా చేసేందుకు కొత్త కొత్త వ్యూహాలను రూపొందిస్తున్నారు. వారి వ్యూహాలను పసి గడుతూ వారి ఎత్తులను చిత్తు చేస్తున్నారు పోలీసులు. ముగ్గురు గంజాయి స్మగ్లర్లు దేవుడి ప్రచార రథంలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తూ సోమవారం పట్టుబడ్డారు. ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలలోకి వెళితే .. భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు సోమవారం మధ్యాహ్నం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై విజయలక్ష్మి, పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తుండగా హర్యానాకు చెందిన మున్షిరాం, భగత, గోవింద్‌లు డబ్బులు జల్సాలకు అతిగా ఖర్చు చేర్చు చేసుకుని, సరిపోకపోవడం వల్ల గంజాయి వ్యాపారం చేయాలని ఆలోచన వచ్చి, వీరు బల్వాన్ అనే వ్యక్తి ప్రోద్భలంతో ఒక ఆటోని కొనుగోలు చేసి దేవుని ప్రచార రథంల తయారు చేసి భక్తుల వేషం ధరించి ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దులలోని కలిమెల పరిసర ప్రాంతాలలో బుజ్జి అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి హర్యానాలో చిన్న చిన్న ప్యాకెట్లు చేసి అవసరమైన వ్యక్తులకు అమ్ముటానికి అక్రమంగా తరలిస్తున్నారని విచారణలో తేలింది. ఈ అక్రమ రవాణాలో ముగ్గురిని పట్టుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఇట్టి పట్టుబడిన ముగ్గురు నిందితుల వద్ద నుండి 484 కిలోల గంజాయి ఒక ఆటో, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీటి విలువ రూ.1.21 కోట్లుగా ఉంటుందని వెల్లడిం చారు. భద్రాచలం టౌన్ సీఐ నాగరాజు కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వెల్లడించారు. ఈ సమావేశంలో సీఐ నాగ రాజురెడ్డి, ఎస్సైలు మధు ప్రసాద్, విజయలక్ష్మి, పీ.వీ.ఎన్‌రావులు పాల్గొ న్నారు.

# ఇంటర్నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లో నారాయణ స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్ వేదికగా జరిగిన 20వ అంతర్జాతీయ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్(ఐజేఎస్‌వో) 2023లో నారాయణ విద్యార్థులు సంచలన విజయం సాధించారు. కనిష్క్ జైన్ మరియు సోహమ్ పెడ్నేకర్ ఇరువురూ గోల్డ్‌మెడల్స్ సాధించినట్టు నారాయణ స్కూల్స్ సగర్వంగా ప్రకటించాయి. ఐజేఎస్‌వో 2023లో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన ఆరుగురు విద్యార్థులలో ఇద్దరు నారాయణకు చెందిన విద్యార్థులు కావటం గమనార్హం. వీరివురూ దేశానికి మరియు సంస్థకు ఎనలేని కీర్తిని తెచ్చారు. కనిష్క్ జైన్, అంధేరిలోని మరోల్‌లోని నారాయణ ఈ-టెక్నో స్కూల్‌లో విద్యార్థి. అలాగే ముంబైకి చెందిన సోహమ్ పెడ్నేకర్, నారాయణ ఐజేఎస్‌వో క్లాస్‌రూమ్ ప్రోగ్రామ్‌లో పాల్గొనడం ద్వారా ఈ ప్రతిష్టాత్మక ఒలింపియాడ్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. విశేషమైన ప్రతిభను ప్రతిభను ప్రదర్శిస్తూ, టీమ్ ఇండియా 5 బంగారు పతకాలు మరియు రజతం సాధించింది. ఐజేఎస్‌వో అనేది 16 ఏళ్లలోపు విద్యార్థుల కోసం సామాన్య శాస్త్రాల దృష్టి సారించే వార్షిక పోటీ. ఈ పోటీ యువకుల విద్య మరియు జీవితాలలో ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. పోటీ పరీక్షల నిర్వహణ యొక్క ముఖ్య లక్ష్యం యువ విద్యార్థులను సైన్స్ అండ్ టెక్నాలజీ వైపు తమ కెరీర్‌ను ప్రేరేపించడం, సైన్సన రంగంలో ప్రతిభావంతులైన వ్యక్తులను గుర్తించడం, సైన్స్ విద్య కోసం పాటుపడటం, యువతలో శాస్త్రీయ అవగాహనను పెంపొందించడం. ఐజేఎస్‌వో 2023 యొక్క 20వ ఎడిసన్ థాయ్‌లాండ్‌లో జరిగింది. నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు పి సింధూర, పి శరణి నారాయణ మాట్లాడుతూ నారాయణ స్కూల్స్‌లో కనిష్క్, సోహమ్ వంటి యువ ప్రతిభావంతులను రూపుదిద్దేందుకు అవసరమైన అధ్యాపక, సాంకేతిక, మేధోపరమన సుసంపన్నమైన వాతావరణాన్ని పెంపొందించినట్టు తెలిపారు. నాల్గున్నర దశాబ్ధాలుగా నారాయణ స్కూల్స్ ప్రతి సంవత్సరం స్థిరమైన విజయాలతో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పుతూ విద్యలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. అంకితభావం, నిబద్ధత ద్వారా విద్యార్థులకు బలమైన పునాదిని నిర్మించడమే కాకుండా వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నేర్చుకోవడాన్ని అలవాటుగా మార్చుతూ వారి ఆకాంక్షలను సాధించడానికి విద్యార్థులను శక్తివంతం చేసే అగ్రశ్రేణి విద్యను అందిస్తున్నట్టు తెలిపారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిస్తాం

**నీటి వాటా విషయంలో కేంద్రంతో చర్చిస్తాం**
**మేడిగడ్డ సందర్శనకు ప్లాన్ చేయండి...**
**అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**



అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఆదేశిస్తామని, నీటి వాటా కోసం కేంద్రంతో చర్చిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులోని మేడిగడ్డ(లక్ష్మీ) బ్యారేజీ సందర్శనకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులను ఆయన ఆదేశించారు. మేడిగడ్డ బ్యారేజీలో పిల్లర్ కుంగడం చాలా తీవ్రమైన అంశమన్నారు. మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన ఏజెన్సీని, అధికారులను పర్యటనలో తన వెంట ఉండేలా చూడాలన్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జలసౌధలో ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు. పెండింగ్, ఇతర ప్రాజెక్టుల పరిస్థితిపై ఆరా తీశారు. ప్రాజెక్టుల గురించి మంత్రికి ఈఎన్సీ మురళీధర్‌రావు వివరించారు. సోమవారంనాడు సమీక్ష అనంతరం ఉత్తమ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. వచ్చేవారం నుంచి ప్రతి ప్రాజెక్టుపై విడివిడిగా ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తామని ఉత్తమ్ చెప్పారు. మేడిగడ్డను ఎవరు నిర్మించినా... జరిగిన ఘటనకు బాధ్యత వహించాల్సిందేనని తేల్చి చెప్పారు. ప్రాజెక్టు నిర్మించిన ఏజెన్సీ, అధికారులు జవాబుదారీలవుతారని స్పష్టం చేశారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కింద నామమాత్రంగా కొత్త ఆయకట్టు ఉందని, ఒక్కో ఎకరా సాగుకు అవుతున్న ఖర్చు వివరాలు చెప్పాలని అధికారులను అడిగానని, ఎస్ఎల్‌బిసి సొరంగం పనుల పురోగతిపై ఆరా తీసినట్లు తెలిపారు. సొరంగం పనులు చేస్తున్న సంస్థకు బిల్లులు బకాయి ఉన్నట్లు తెలిసిందని, రాష్ట్రంలోని 40వేల చెరువులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని మీడియాకు వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మీద లక్ష కోట్లు ఖర్చు పెట్టిన తర్వాత నామ మాత్రంగా కట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు సమీక్షలో మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగడంపై మంత్రికి అధికారులు వివరణ ఇచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి రూ.4,600 కోట్లు ఖర్చు చేశామని, అందులోని ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగడంతో... మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందని తెలిపారు. అనంతరం స్పందించిన మంత్రి ఉత్తమ్.... ఇది చాలా తీవ్రమైన అంశమని, ప్రాజెక్టు సందర్శనకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

# జనార్ధన్‌రెడ్డి రాజీనామాను స్వాగతిస్తున్నాం

**మిగతా సభ్యులూ రాజీనామా చేయాలి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** టిఎస్‌పిఎస్సీ ఛైర్మన్‌గా జనార్ధన్‌రెడ్డి రాజీనామాపై బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ స్పందించారు. జనార్ధన్‌రెడ్డి రాజీనామాను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా టిఎస్‌పిఎస్సీ సభ్యులు రాజీనామా చేయాలన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పేర్కొన్నారు.' ఈ పని మార్చి నెలలోనే చేసి ఉంటే బాగుండె, అసలు నిజాలు ప్రజలకు తెలిసేవి. ప్రవళిక లాంటి నిరుద్యోగుల విలువైన ప్రాణాలు పోయేవి కావు. అదే విధంగా సిట్ ఇన్వెస్టిగేషన్ అంతా అసలు నిందితులను రక్షించడానికే జరిగింది. దాని మీద కూడా పూర్తి స్థాయి సమీక్ష జరపాలని నిరుద్యోగుల తరఫున బిఎస్పీ కోరుతోంది. ఈ సారైనా నీతికి, నిజాయితీకి, చక్కటి పరిపాలన దక్షతకు మారుపేరైన వ్యక్తులను రాజకీయాలకు అతీతంగా సభ్యులుగా నియమించాలని ఆయన రేవంత్‌రెడ్డి సర్కార్‌ను కోరారు.

# ఆర్టికల్ 370 రద్దును సుప్రీంకోర్టు సమర్ధించడం విచారకరం

**సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణ జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని బీజేపీ ప్రభుత్వం రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం విచారకరమని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు.
రాజ్యాంగ వ్యవస్థను బద్దలుకొట్టే 370 ఆర్టికల్‌ను రద్దు చేయడాన్ని సుప్రీంకోర్టు సమర్థించడం ప్రమాదకర చర్య అని అన్నారు. సుప్రీంకోర్టు సమర్థించడం అంటే బీజేపీ దుష్ట విధానాన్ని సమర్థించడమే అవుతుందని నారాయణ అన్నారు. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ వ్యతిరేక చర్య మాత్రమే కాదని, జమ్మూకాశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీల ఉల్లంఘన అని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు చేయడం లౌకిక వ్యవస్థను చిన్నాభిన్నం చేయడమేనని.. కనీసం సుప్రీంకోర్టు అయినా దీనిని కాపాడుతుందని అనుకున్నానని.. కానీ కోర్టు కూడా కాపాడలేకపోయిందని నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.

# ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 11:** ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్(ఏపీ ఎస్ఎఫ్‌సి) నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు జీవన్‌రెడ్డి ఇంటికి ఏపీ ఎస్ఎఫ్‌సీ అధికారులు నోటీసులు అంటించారు. 2017లో తీసుకున్న రూ.20 కోట్ల రుణం చెల్లించాలని నోటీసుల్లో ఏపీ ఎస్ఎఫ్‌సీ పేర్కొంది.

# క్లాట్-2024 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడమీ విద్యార్థుల ప్రభంజనం

**వివిధ కేటగరీల్లో 1, 3, 5, 10వ ర్యాంకులు సొంతం**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న నేషనల్ లా యూనివర్సిటీల్లో 5 ఏళ్ల లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ లా ఎంట్రన్స్ టెస్ట్(క్లాట్)-2024 ఫలితాల్లో శ్రీచైతన్య ఐఏఎస్ అకాడ విద్యార్థులు వివిధ కేటగిరీల్లో అత్యధికంగా స్టేట్, ఆలిండియా ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు.
తెలుగు రాష్ట్రాల్లో శ్రీచైతన్య విద్యార్థులు కె వినోత్న స్టేట్ 1వ ర్యాంక్, ఎన్ సాయి రాహుల్ స్టేట్ 3వ ర్యాంక్, షేక్ మహ్మద్ ఆసీఫ్ స్టేట్ 5వ ర్యాంక్, ఏ హర్షవర్ధన్ సాయి 10వ ర్యాంకన, కె స్వరూప్ 11వ ర్యాంక్, డీ హర్ష 14వ ర్యాంక్, జి నేహ 18వ ర్యాంక్ ఎం రోహిత్ 25వ ర్యాంక్, బి హేమలత 30వ ర్యాంక్, బి అభిలాష్ స్టేట్ 41వ ర్యాంక్ వంటి టాప్ 50లోపు ర్యాంకులతోపాటు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరీలో 85వ ర్యాంక్, 123వ ర్యాంక్, 470వ ర్యాంక్, 482వ ర్యాంక్, 547వ ర్యాంక్, 864వ ర్యాంక్, 1052వ ర్యాంక్, 1287వ ర్యాంక్, 1516వ ర్యాంక్, 2225వ ర్యాంక్, 3137వ ర్యాంక్, 3798వ ర్యాంక్, 3914వ ర్యాంకన, 4282వ ర్యాంక్, 6897వ ర్యాంక్, 8571వ ర్యాంక్, వంటి బెస్ట్ ర్యాంక్‌లను తమ విద్యారుథలు సాధించి నల్సార్ వంటి టాప్ యూనివర్సిటీల్లో ప్రవేశాలు పొందే అవకాశాన్ని పొందారని, ఇంకా ఎందరో విద్యార్థులు ఈ క్లాట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరక్టర్ ఇన్ఫినిటీ లెర్న్ కో ఫౌండర్ సుష్మ తెలిపారు. సివిల్స్‌తోపాటు క్లాట్ సీయూఈటీ, ఐపీఎం, వంటి ప్రతిష్టాత్మకమైన పోటీ పరీక్షలకు ఇంటర్‌తోపాటు కెరియర్ ఓరియంటెడ్‌గా ఇంటిగ్రేటెడన శిక్షణను అందిస్తోన్న శ్రీచైనత్య ఐఏఎస్ అకాడమీ పరీక్ష ఏదైనా అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు.

# బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రం

**సంపద దోపిడీ, వనరుల దుర్వినియోగం**
**రాష్ట్రవ్యాప్తంగా ప్రజాదర్బార్లు, ప్రత్యేక అధికారులు: ఆర్థిక శాఖ మంత్రి భట్టి**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ఆర్థిక పరిస్థితులపై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. 2014 ముందు, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితుల గూర్చి సవివరమైన నివేదికను సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుండి గ్రామ స్థాయి అధికారి వరకూ అందరూ ప్రజల కోసం పనిచేసే విధంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. ప్రతీ వ్యవస్థ, ప్రతీ కార్యాలయం తన కోసమే ఉందని ఈ రాష్ట్ర ప్రజలకు నమ్మకాన్ని కలిగించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందున్న కర్తవ్యమన్నారు. మధిరలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ సరైన సమయంలో సరైన వేదికపై ఈ శ్వేత పత్రం విడుదల ఉంటుందని చెప్పారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చారిత్రాత్మకమైన ప్రజల తీర్పు తర్వాత తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఈ క్రమంలో దేవాలయంగా భావించే అసెంబ్లీలో ఈ నెల 14 నుండి సమావేశాలు జరుగుతాయని తెలిపారు. నీళ్ల, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసం తెలంగాణ సమాజం కొట్లాడి రాష్ట్రాన్ని తెచ్చుకుందని వ్యాఖ్యానించారు. 10 ఏళ్ల పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదని విమర్శించారు. పైగా వారి స్వేచ్ఛను సైతం హరించిందని ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో వనరులు దుర్వినియోగమ య్యాయన్నారు. ఇదే సమయంలో సంపద దోపిడీకి గురైనట్లు చెప్పారు. పదేళ్లపాలు అస్తవ్యవస్థమైన పాలన చేశారని అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతేకాకుండా సంస్థలు, వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. భారత రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్న తర్వాత వ్యవస్థీకృతమైన సమాజాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసి 70 సంవత్సరాల వెనుకున్న ఆర్థిక అసమానతలు కలిసిన ఫ్యూడల్ సమాజాన్ని నిర్మించిందని పేర్కొన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పరిపాలనలో జరిగిన కుట్రపూరితమైన పాలనకు ఇక చరమగీతం పాడుతున్నామని తేల్చి చెప్పారు.



సోమవారం మధిరలో మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క

# నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

**విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే జిఎస్సార్**

**భూపాలపల్లి / భూపాలపల్లిరూరల్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** ఎంతో నమ్మకంతో నియోజక వర్గ ఎంఎల్‌ఏగా గెలిపించినందుకు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని గండ్ర సత్యనారాయణరావు వెల్లడించారు. భూపాలపల్లి నియోజకవర్గ ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచిన అనంతరం తొలి సారిగా తన స్వగ్రామం గణపురం మండలం బుద్దారం గ్రామ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం బుద్ధారం గ్రామం నుండి గణపురం, బుర్రకాయల గూడెం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, మోరంచపల్లి, చెల్పూర్, మంజూర్‌నగర్, భూపాలపల్లి పట్టణం వరకు భారీ ర్యాలీ నిర్వహించగా కాంగ్రేస్ నాయకులు, కార్యకర్తలు అఖండ స్వాగతం పలికారు. పూలబోకేలను అందిస్తూ శాలువాలతో సన్మానం చేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని భారత్ పంక్షన్‌హాల్‌లో సన్మాన కార్యక్రమం నిర్వహించిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సన్మానం చేశారు.
అనంతరం ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో గెలిపించి శాసనసభకు పంపించిన నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని, అదే విధంగా నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి బుధవారం క్యాంపు కార్యాలయంలో ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవటం కోసం పని చేస్తామని ప్రకటించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు తదితరుల సహకారంతో నియోజక వర్గంను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. సిఎస్ఆర్, డిఎంఎఫ్టీ నిధులు నియోజక వర్గంకు పూర్తి స్థాయిలో అందేలా చూడటంతో పాటు నియోజక వర్గంలోని ప్రతి మండలంలోని అన్ని గ్రామాల సమస్యలను గుర్తించి పరిష్కరించుటకు కృషి చేస్తామని వెల్లడించారు.
నియోజక వర్గ అభివృద్ధికి పట్టువదలని విక్రమార్కుడిగా పనిచేస్తానని, తప్పులు చేసే ఏ ఒక్క వ్యక్తిని క్షమించనని పేర్కోన్నారు. గణపురం చెరువును టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుకు కృషి చేస్తామని ప్రకటించారు. కాంగ్రేస్ పార్టీ కార్యకర్తలు ఈ ఎన్నికల్లో అహర్నిషలు కృషి చేసినందున వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు కటంగూరి రాంనర్సింహారెడ్డి, గాదర్ల అశోక్, ఎస్ఎస్ఆర్ సంపత్‌రావు, డీసీసీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, పీసీసీ మెంబర్ చల్లూరి మదు, పట్టణ, రూరల్, మండల అద్యక్షులు ఇస్లావత్ దేవన్, సుంకరి రాంచంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి మోటపలుకుల రమేష్, వైఎస్సార్ టీపీ జిల్లా అద్యక్షులు అప్పం కిషన్, కాంగ్రేస్ నాయకులు గండ్ర సత్యనారాయణరెడ్డి, సూరినేని తిరుమల్‌రావు, పట్టణ నాయకులు అంబాల శ్రీనివాస్, రాంనేని రవీందర్, బుర్ర కోంరయ్య, పిప్పాల రాజేందర్, దాట్ల శ్రీనివాస్, కుర్మిల్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, క్యాతరాజు సాంబమూర్తి, ఐఎన్‌టియుసి నాయకులు పసునూటి రాజేందర్, జోగ బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పెరిగిన చలి తీవ్రత

**కనిష్టంగా 12 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, డిసెంబరు 11, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా రాత్రి పూట చలి పంజా విసురుతోంది. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల కంటే తక్కువగా నమోదవుతున్నాయి. కొన్ని చోట్ల 12 డిగ్రీల మేర కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఈ ఏడాది ఎల్ నినో కారణంగా ఒకింత ఆలస్యంగా చలి తీవ్రత పెరుగుతోంది. ఉదయం పూట పొగ మంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రధానంగా శివారు ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకు దాటినా రోడ్లు కనిపించక తిప్పలు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడంతో చలి గాలులు వీస్తున్నాయి. నగరంలోని పలు చోట్ల ఉష్ణోగతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి. అత్యల్పంగా మారేడ్పల్లిలో 14.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఆదిలాబాద్‌లో కనిష్టంగా 12.7 డిగ్రీలు కాగా, గరిష్టంగా 30 డిగ్రీలు నమోదయ్యాయి.

# అడివి శేష్ జి2 కోసం..

అడివి శేష్ జి2 ఫస్ట్‌లుక్ విడుదలైనప్పటినుంచి ఈచిత్రంపై అంచనాలు పెరిగాయి.సినిమా స్కేల్ మరింత పెద్దదిగా కన్పిస్తోంది.బనితా సందు హీరోయిన్‌గా నటిస్తోంది. యాక్షన్ స్పై థ్రిల్లం ˉఇపుడు సెట్స్ పైకివెళ్లింది.జి2 షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. మొదటి దశ నుంచి



అంతర్జాతీయ స్థాయిలో ఈసినిమా రూపొందుతోంది. ఈసినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో 5 అంతస్థుల లావిష్ గ్రాస్‌సెట్‌ను నిర్మించారు.. క్రిస్ప్ సూట్ ధరించిన అడివి శేష్ అందరినీ ఆకట్టుకున్నారు. జి2 స్పై థ్రిల్లర్ ..ఇది సక్సెస్‌ఫుల్ గూఢచారిఫ్రాంచైజీలో నెక్ట్స్‌లెవల్ లో దేశం కోసం పోరాడటానికిఇండియా వెలుపల మిషన్‌లో ఉన్న గూఢచారి కథగాతెలిపారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై టిజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు.

# తెలుగులో గ్యాప్ తీసుకోలేదు: హీరో వైభవ్

యువ హీరో,సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి తనయుడు వైభవ్ నటించిన తాజా చిత్రం ఆలంబన . ఆయన సరసన పార్వతినాయర్ హీరోయిన్‌గా నటించారు.మురళిశర్మ కీలక పాత్ర పోషించారు.. పారి కె.విజయ్ దర్శకత్వం వహించారు. కోటపాటి జె.రాజేష్ సమర్పణలో కేజీఆర్ స్టూడియోస్, కౌస్తుర్ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు నిర్మిస్తున్నాయి. గంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈసినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తుంది. డిసెంబర్ 15న తెలుగు ,తమిళ



భాషల్లో సినిమాను విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా సోమవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో ఏర్పాటు చేశారు. హీరో వైభవ్ మాట్లాడారు. నాకు చాలా పెద్ద సినిమా అన్నారు. ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అనాననరు. తెలుగులో మహేశ్వర్‌రెడ్డిగారు విడుదలచేస్తున్నారన్నారు. ఇపుడు ఓటిటి సినిమా థియేటర్ సినిమా అని అందరూ మనకు చెబుతున్నారని అనాననరు. అందరితో యాక్ట్‌చేయటం సంతోషంగా ఉందన్నారు.దర్శకుడు పారి కె.విజయ్ మాట్లాడుతూ, నా తొలిచిత్రమన్నారు. తమిళంతోపాటు తెలుగులో కూడ విడుదల అవటంచాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమా పెద్దవిజయం సాధిస్తుందనే నమ్మకంతో ఉన్నామన్నారు. కార్యక్రమంలో పార్వతినాయర్ ,గంగ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత మహేశ్వర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.

# పెద్ద విజయం సాధించాలి: అనిల్ రావిపూడి

బిగ్‌బాస్ ఫేం సోహెల్ టైటిల్‌రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్‌ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్లపై ఎడి పాషా నిర్మిస్తున్న చిత్రం బూట్ కట్ బాలరాజు .. మేఘలేఖ, సునీల్, సిరిహన్మంత్, ఇంద్రజ నటిస్తున్నారు. .ఇప్పటికే విడుదలైన ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. సోమవారం బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి బూట్‌కట్ బాలరాజు టీజర్‌ను విడుదల చేశారు. ఫ్యామిలీ, ఫ్రెండ్స్, లవ్, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. బూట్ కట్ బాలరాజు పాత్రలో సోహెల్ హైలీ ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఆకట్టుకున్నారు. సునీల్‌తో పాటు ముక్కు అవినాష్, సద్దాం పాత్రలు



వినోదాన్ని పంచాయి.. మేఘలేఖ, ఇంద్రజ పాత్రల ప్రెజెన్స్ అలరించింది . నేపథ్య సంగీతం వినోదాన్ని రెట్టింపు చేసింది. అనిల్ రావిపూడి మాట్లాడుతూ, టీంకు బెస్ట్ విషెస్ అనిఅన్నారు. ఈచిత్రం హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో సోహెల్, బెక్కం వేణు గోపాల్, దర్శకుడు శ్రీ కోనేటి, నిర్మాత పాషా, ఇంద్రజ, మేఘలేఖ తదితరులు మాట్లాడారు.



## బర్త్‌డే బేబీ

ఆకట్టుకునే అందం, నటనతో తెలుగు ప్రేక్షకుల్లోమంచి పేరు తెచ్చుకున్న హీరోయిన్ నభానటేష్.. నన్ను దోచుకుందువటే.. ఇస్మార్ట్ శంకర్ , సోలో బ్రతుకే సోబెటర్., డిస్కోరాజా, అల్లుడు అదుర్స్ ..మాస్ట్రో వంటి చిత్రాల్లో విభిన్నమైన క్యారెక్టర్స్‌తో నటించి ఆకట్టుకుంది.. సినిమాల బాక్సాఫీసు రిజల్ట్‌తో సంబంధం లేకుండా హీరోయిన్‌గా క్రేజ్ తెచ్చుకుంది.. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే నభానటేష్ ఎప్పటికపుడు ఫొటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్‌ను ఇంప్రెస్ చేస్తుంటుంది. భుజం గాయం కారణంగా సినిమాల నుంచి చిన్న బ్రేక్ తీసుకుంది.. త్వరలో ఆమె కొన్ని ఎగ్జయిటింగ్ ప్రాజెక్ట్సు అనౌన్స్ చేయబోతుంది.. తాజాగా నభానటేష్ బర్త్‌డే.. సోషల్‌మీడియాలో నభాకు విషెస్ చెబుతూ ఫాలోవర్స్ పోస్టులు చేస్తున్నారు. ఆమె మళ్లీ తెలుగు తెరపై సందడి చేయాలని వారంతా కోరుకుంటున్నారు.

# 'డంకీ' నుంచి 'ఓ మాహీ' ప్రమోషనల్ సాంగ్

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ , రాజ్‌కుమార్‌హిరాని కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం డంకీ. ప్రపంచవ్యాప్తంగా ఈమూవీ డిసెంబర్ 21న భారీస్థాయిలో విడుదల కానుంది.. ఇప్పటికే డంకీ నుంచి డ్రాప్1లో విడుదలైన వీడియో,డంకీడ్రాప్2లో విడుదలైన లుట్ పుట్ గయా. పాట, డంకీ డ్రాప్3లో విడుదలైన నికలే ది కబీ హమ్‌ఘర్ సి..పాట ..డంకీ డ్రాప్4లో విడుదలైన



ట్రైలర్‌తో సినిమాపై హైఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి.. రోజురోజుకీ ఈ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి.తాజాగా ఈచిత్రం మేకర్స్ డంకీ డ్రాప్ 5 అం టూ ..ఓ మాహీ..అనేప్రమోషనల్ వీడియో సాంగ్ విడుదల చేస్తున్నారు. ముందుగా ఈపాటకు సంబంధించిన గ్లింప్స్‌ను విడుదలచేశారు. రీసెంట్‌గా షారూక్‌తన అభిమానులు, నెటిజన్స్‌తో సెషన్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఓ మాహీ ..సాంగ్ తనకెంతో ఇష్టమని చెప్పటంతో అభిమానులు ,ప్రేక్షకులు ఈ పాట కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. డంకీ చిత్రంలో టాలెం టెడ్ ఆర్టిస్టులు ప్రేక్షకులను మెప్పించ టానికి సిద్ధమవుతున్నారు. బోమన్ ఇరాని, తాప్సీ పన్ను, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనీల్ గ్రోవర్ సహా బాలీవుడ్ బాద్‌షా షారూక్ ప్రేక్షకుల హృదయాలను దోచుకోనున్నారు. ఏ జియో స్టూడియోస్ , రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ,రాజ్‌కుమార్ హిరాణి ఫిల్మ్సు బ్యానర్స్ సమర్పణలో రాజ్‌కుమార్ హిరాణి, గౌరీఖాన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం క్రిస్మస్ సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున డిసెంబర్ 21న విడుదల కానుంది.

# 'సైంధవ్' నుంచి మరోపాట రిలీజ్

విక్టరీ వెంకటేష్ మైల్‌స్టోన్ 75వ చిత్రం సైంధవ్... ప్రమోషన్స్ జోరుగా సాగుతున్నాయి.. శైలేష్ కొలను దర్శకత్వం వహించారు. ఈచిత్రం ప్రతి అప్‌డేట్ కోసం యూనిట్ ఒక ఈవెంట్ నిర్వహించింది.. ఇప్పటికే టీజర్, సాంగ్ విడుదల చేశారు. సోమవారం వీవీఐటి కాలేజీలో విద్యార్థుల సమక్షలో సినిమా సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు.సెన్సేనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం అందించారు. వెంకటేష్ , శ్రద్ధా శ్రీనాథ్ మధ్య సాగే సంభాషణలతో పాట ప్రారంభం అవుతుంది.. ఆమె అతని భార్య కాదు కానీ.. కుటుంబ సభ్యురాలిగా ఉండాలను



కుంటుంది. సారా పోషించిన వెంకీ కుమార్తె పాత్రతోపాటు ఇద్దరి చూడచక్కని ప్రయాణాన్ని ఆకట్టుకుంది. జ్వరం ఉన్నపుడు పాప వెంకటేష్‌ను చూసుకోవటం, తల్లి కామల్‌లో శ్రద్ధ సంతకం చేయటం,వెంకీ తన కుమార్తెను ఉత్సాహపరిచేందుకు పాఠశాల వార్షిక వేడకలో హాజరుకావటం వంటి సన్నివేశాలతో ఈపాట మనసుని హత్తుకుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతకంపై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. సైంధవ్ చిత్రం వచ్చే ఏడాది జనవరి 13న అన్ని దక్షిణ భాషలు, హిందీలో విడుదల కానుంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్' రిలీజ్ డేట్

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్..హిందీల అరంగేట్రం చేస్తున్న చిత్రం ఆపరేషన్ వాలెంటైన్..సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్‌లో ఒక విజువల్‌వండర్‌గా ఉండబోతుందని తెలిపారు.. యదార్థ సంఘటన స్ఫూర్తితో రూపొందుతున్న ఈచిత్రంలో వరుణ్‌తేజ్ ఇండియన్ ఎయిర్ పైలట్‌గా కన్పించనునానరు. రాడార్ ఆఫీసర్‌గా మానుషి చిల్లార్ నటిస్తున్నారు., ఇది తెలుగు చిత్రపరిశ్రమలో ఎయిర్‌ఫోర్స్ పై తొలిచిత్రమని తెలుస్తోంది. సినీ ప్రేక్షకులకు గొప్ప సినిమా అనుభూతిని కల్పిస్తామని నిర్మాతలు ఇటీవల ఈచిత్రాన్ని వాయిదా వేస్తున్నట్టు తెలిపారు. ఇపుడు మోషన్ టీజర్‌తో సినిమా రిలీజ్‌డేట్‌ను అనౌన్స్ చేశారు. ఆపరేషన్ వాలెంటైన్ ..వచ్చే ఏడాది ఫిబ్రవరి 16న విడుదల చేస్తున్నట్టు పేర్కొన్నారు. వరుణ్‌తేజ్, మానుషి చిల్లర్ అతిపెద్ద వైమానిక దాడుల్లో ఒకదానికి సిద్ధమవుతున్నందున అద్భుతమైన మోషన్‌టీజర్ ఆపరేషన్ వాలెంటైన్ ప్రపంచం గురించి ఒక గ్లింప్స్‌గా ప్రజెంట్‌చేస్తోంది. నిజమైన



సంఘటనల నుంచి ప్రేరణ పొందిన ఆపరేషన్ వాలెంటైన్ ..దేశభక్తి, ఎడ్జ్ ఆఫ్ ది సీట్ ఎంటర్‌టైనర్‌గా ఉంటుందన్నారు .మన వైమానిక దళవీరుల అసమానమైన ధైర్యసాహసాలను ,దేశాన్ని రక్షించటంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లను చూపనుంది. ఈచిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్ , రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు. నందకుమార్ అబ్బినేని ,గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు. ఈచిత్రం తెలుగు ,హిందీ భాషల్లో విడుదల కానుంది

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం

స్టార్ బాయ్ సిద్ధ జొన్నలగడ్డ మల్టీటాలెంటెడ్ అన్న సంగతి తెలిసిందే.. హీరోగా, స్క్రీన్ రైటర్‌గా, కోఎడిటర్‌గా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా పలు విభాగాల్లో తన సత్తాను చాటుకుంటూ ఉన్నారు. డీజె టిల్లు చిత్రంతో తిరుగులేని బ్లాక్‌బస్టర్ తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం ఆయన ఎంతో సెలెక్టివ్‌గా సినిమా కథలను ఎంచుకుంటున్నారు .తాజాగా ఈ హీరో బొమ్మరిల్లు భాస్కర్‌తో చేతలు కలిపారు. .ఈమూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్



నిర్మిస్తున్నారు .ప్రస్తుతం ఈచిత్రానికి వర్కింగ్ టైటిల్‌గా ఎస్వీసిసి 37 అని ఫిక్స్ చేశారు. రీసెంట్‌గా ఈసినిమా పూజా కార్యక్రమాలు జరిగిన సంగతి తెలిసిందే.. సోమవార ఈమూవీ షూటింగ్ ప్రారంభం కానుందని ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈపోస్టర్‌లో బొమ్మరిల్లు భాస్కర్, నిర్మాత ప్రసాద్, హీరో సిద్ధు జొన్నలగడ్డ కన్పించారు. మోస్ట్ ఎలిజబుల్ బ్యాచ్‌లర్ వంటి సూపర్‌హిట్‌తో బొమ్మరిల్లు భాస్కర్ మళ్లీ అందరినీ ఆకట్టుకున్నారు. అలాంటి డైరెక్టర్‌తో యూత్ సెన్సేషన్ సిద్ధు జొన్నలగడ్డ సినిమా చేస్తున్నాడని తెలియటంతోనే అంచనాలు పెరిగాయి.. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతుననన ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని భావిస్తున్నారు.త్వరలో మరిన్ని వివరాలను తెలియజేయనున్నారు.

# 'హాయ్ నాన్న' టీంకు అభినందన





నాని హీరోగా నటించిన తాజా చిత్రం హాయ్‌నాన్న.. అన్నివైపుల నుంచి ప్రశంసలు అందుకుంటోంది.. ఇలాంటి అద్భుతమైన డ్రామాతో వచ్చినందుకు చాలామంది ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఈచిత్రం టీంకు అభినందనలు తెలపుతూ మెసేజ్ పెట్టారు. హాయ్‌నాన్న టీంకు అభినందనలు.. ఎంతో మధురమైన చిత్రమన్నారు. నిజంగా మనసుని హత్తుకుందని తెలిపారు. నానిగారు అద్భుతమైన నటన కనబరిచారని అన్నారు. ఇలాంటి మంచి కథను చేసేందుకు చాలా గౌరవంగా ఉందన్నారు. డియర్ మృణాల్ మీస్వీట్‌నెస్ తెరపై వెంటాడుతోందని పేర్కొన్నారు. మీలాగే అందంగా ఉందన్నారు. ఇలాంటి స్వీట్ మూవీని ప్రేక్షకులకు అందించిన నిర్మాతలకు అభినందనలు అనితెలిపారు.

# సినీతారల సందడి



హైదరాబాద్ లయన్ కిరణ్ ఆధ్వర్యంలో ఇంద్రలోక్ థీమ్‌తో కూడిన కె.పార్టీ ఫ్యాషన్‌షో ఈవెంట్ అబ్బురపరిచింది. తారామతి బాలాదరి లయన్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంద్రలోక్ థీమ్‌త కెపార్టీ ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. ఏటా లయన్ కిరణ్ తన బర్త్‌డే సందర్భంగా నిర్వహించే కెపార్టీ ప్రత్యేక థీమ్‌లతో నిర్వహిస్తూ ఉంటారు. .ఇపుడు ఇంద్రలోక్ థీమ్‌తో నిర్వహించిన కెపార్టీ ఫ్యాషన్ షోలో సెలబ్రిటీలు,పొలిటీషియన్స్ ,బిజినెస్ మాన్స్, చాలా సరదాగా ఎంజాయ్ చేశారు. సుచిరిండియా సిఇఒ లయన్ కిరణ్ హోస్ట్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో నటుడు సాయికుమార్, అనూప్ రూబెన్స్, ఆర్పీ పట్నాయక్, బిగ్‌బాస్ ,అశ్విని, సరయు, మిత్రశర్మ, ఖయ్యూమ్, సోహైల్, కనిష్క, భూపాల్,మధునందన్, శివారెడ్డి, ఇంటర్నేషనల్ మోడల్స్ ఫ్యాషన్‌తో, రాజకీయ,వ్యాపార ప్రముఖులు, తెలుగు ఇండస్ట్రీకి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు-మూడు, గులాబీనీరు-టీస్పూన్, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- అర టీస్పూన్, నీళ్లు-లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు.

దీంట్లో ఎక్కువగా ఉండే విటమిన్-సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గు, జలుబు బారినపడకుండా చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.



**శంఖుపుష్పాలతో....** కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు- అర కప్పు, తేనె-టేబుల్ స్పూన్, నిమ్మచెక్క-ఒకటి, నీళ్లు-రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్ల, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయులను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



**గోంగూరపూలతో...**

కావాల్సినవి : ఎండిన గోంగూరపూలు-ఆరు, నీళ్లు-రెండు కప్పులు, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్-ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ఇవే కాక నీలంపూలతో నీలం టీ తయారుచేస్తారు. ❑



# ఒంటరి పెద్దల జీవితాల్లో వెలుగులు..



ఓ టీనేజీ పిల్లాడు డబ్బుల కోసం తెలియని వ్యక్తిని అత్యంత కిరాతకంగా చంపడమే కాదు.. ఆపై మృతదేశం ముందు డ్యాన్స్ చేస్తూ పైశాచికంగా ప్రవర్తించాడు. ఢిల్లీలోనే కాదు.. చిన్న కారణాలకే తోటివారిపై దాడికి దిగుతున్న ఉదంతాలను చూస్తున్నాం. ఈ టీనేజింగ్‌లు, వేధింపులు సరేసరి. ఇలాంటివారికి సరైన దిశను చూపిస్తున్నారు. మాకేమీ చేతకాదంటూ నిరాశలోకి కుంగిపోతున్న మహిళలు.. ఒంటరితనంతో బాధపడే పెద్దల జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. **చిన్మయి తమ్మారెడ్డి**. అందుకే సామన్యాలే కాదు.. సెలబ్రిటీలూ తనను ఆశ్రయిస్తున్నారు.

సమస్యను చూసి బాధపడుతూ కూర్చోను. దాని పరిష్కారం కోసం వెతుకుతూ నన్ను నేను ఆనందంగా ఉంచుకుంటా. చిన్నప్పటి నుంచీ ఇదే తత్వం. చుట్టూ ఉన్నవాళ్లు బాధపడుతున్నా తట్టుకోలేను. స్కూల్లో ఉన్నప్పుడు స్నేహతురాళ్లతో కలిసి మురికివాడలకు వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతలపై అవగాహన కల్పించేవాళ్లం. ఇలా చేయమని నాకెవరూ చెప్పలేదు. ఇదంతా నాన్న ప్రభావం. నాన్న బాలగంగాథర్ నిజామాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పనిచేసేవారు. ఎవరికి సాయం కావాలన్నా కాదనకుండా చేసేవారు. అమ్మ రాణి. స్వస్థలం కృష్ణాజిల్లా అయినా నేను పుట్టి పెరిగింది రుద్రూర్‌లో.

**దారి మార్చుకుని...** నాకు ఫ్యాషన్ డిజైనింగ్ చేయాని ఉండేది. కానీ ఎదుటివారి ఆనందం మరింత సంతృప్తినివ్వడం గమనించి దారి మార్చుకున్నా. బిఏ సైకాలజీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, లైఫ్ కోచ్ కోర్సులు చేశా. అమెరికా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌నీ అందుకున్నా. కౌన్సెలింగ్ సైకాజలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. 13 ఏళ్ల ఆపై వయసు వారికి కౌన్సెలింగ్ చేస్తా. అమ్మాయిల్ని ఏడిపించడం, దాడి, వెంటపడటం చేసిన టీనేజర్లకు షీటీమ్ 'భరోసా'తో కలిసికౌన్సెలింగ్ ఇచ్చా. వీళ్లలో సానుకూలత నింపి, తిరిగి ఆ మార్గంలోకి వెళ్లకుండా చూశా. నిజానికి వీళ్ల సమయం గడపకపోవడం, మొబైళ్లిచ్చి ఊరుకోవడం, బలవంతంగా తమ ఇష్టాలను రుద్దడం.. చేస్తుంటారు. తీరా వాళ్లు కోరుకున్నట్లుగా సాధించలేకపోతే తిడుతుంటారు. దీంతో ఆ పిల్లల్లోఆత్మవిశ్వాసం దెబ్బతిని దేనికీ పనికిరామన్న స్థితిలోకి వెళ్లిపోతారు. ఫలితమే తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం వగైరా. నేను లైఫ్‌కోచ్, మోటివేషనల్ స్పీకర్‌ని కూడా, యువత ఈ స్థితి వరకూ రాకుండా చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వారితో ఈ చర్యల వల్ల కలిగే నష్టాలు చెప్పడమే కాదు ప్రేరణనీ నింపుతున్నా స్పెషల్ ఒలింపిక్ భారత్‌తో కలిసి మానసిక సమస్యలున్న పిల్లల కోసం పనిచేస్తున్నా. ఇవేకాదు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, టీచర్లు ప్రొఫెసర్లకు మోటివేషనల్ స్పీచ్‌లిస్తుంటా. పదిహేను వేలమంది పోలీసులతోనూ కలిసి పనిచేస్తున్నా.

**పెద్దవాళ్లయినా ...** ఇల్లు, పిల్లల కోసం కెరియర్‌ని పక్కన పెట్టేస్తారు.వాళ్లే లోకంగా బతికేస్తారు. తీరా చదువు కోసమని వాళ్లు దూరప్రాంతాలకు వెళ్లగానే 'నా అస్తిత్వమేం'టన్న సందిగ్ధంలోకి వెళ్లిపోతారు. ఎంతో అనుభవమున్న పెద్దవాళ్లూ పలకరించేవారు లేక కుంగిపోతుంటారు. వీళ్లకోసం 'రీ డిస్కవరీ, రీఇన్వెంట్' సెషన్లు నిర్వహిస్తుంటా. ఇప్పటివరకూ వేలమందికి కౌన్సెలింగ్ ఇచ్చా. అయితే వాళ్ల ఇబ్బందిని దగ్గరుండి చూస్తా కదా.. నా కారణంగా వాళ్ల జీవితాల్లో మార్పు రావడం చూస్తే చాలా సంతృప్తి. అందుకే పెళ్లి కూడ చేసుకోలేదు. నేనెప్పుడూ సలహాలు ఆలోచించి పెట్టుకోను. వాళ్లతో మాట్లాడి, సమస్య తెలుసుకున్నాక.. దానినుంచి బయటపడటానికి నాకు తోచిన, సులువైన మార్గాన్నే సూచిస్తా. కాబట్టే ఇంతమందితో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. సెలబ్రిటీలకూ కౌన్సెలింగ్ ఇస్తున్నా. హిందీ నటి మనీషా కోయిరాలా తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడ్డాక తెలిసిన వారి ద్వారా నన్ను సంప్రదించారు. ఆవిడకు పదేళ్లుగా కౌన్సెలర్‌గా ఉన్నా. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ ఎన్నో. ఆడవాళ్లు బలహీనుత అనుకుంటారు. ఒక బిడ్డని భూమిమీదకు తీసుకురావడానికి ఎంత నొప్పిని భరిస్తారు? దానిముందు ఏ సమస్య అయినా చిన్నదే. పోల్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలు పక్కన పెట్టి మీకోసం మీరు ఆలోచించడం, నచ్చింది చేయడం ప్రారంభించండి. అప్పుడే ఆనందంగా సాగగలరు. ❑

# టిఫిన్ మానేస్తే ..




కొంత మంది అమ్మాయి లు బరువు తగ్గాల నుకొని అల్పాహారాన్ని మానివేస్తారు. తగ్గలేరు సరికదా నీరసం, నిస్సత్తువ తోడవుతాయి. జుట్టు రాలడం మొదలైంది. ఉదయం ఆరోగ్య పరంగా పలు ప్రయోజనాలను అందించే అల్పాహారాన్ని మానేయడం సరైనది కాదంటున్నారు నిపుణులు.

**జీవక్రియలు.** శరీరానికి దాదాపు 12 గంటల విరామం తర్వాత అందించే అల్పాహారం జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఈ విరామాన్ని పెంచినా లేదా పూర్తి దాటవేసినా కూడా జీవక్రియల వేగం క్రమేపీ మందగిస్తుంది. కెలోరీలను ఖర్చు చేసే శక్తిని నెమ్మదిగా శరీరం కోల్పోతుంది. దాంతో కొవ్వు పెరుగుతుంది. అల్పాహారాన్ని తీసుకోనివారిలో కన్నా తీసుకున్నవారిలో జీవక్రియల వేగం అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. శరీరంలోని చక్కెర స్థాయులను అల్పాహారం సమన్వయం చేస్తుంది. లేదంటే మైగ్రేన్ సమస్య, రక్తపోటు వంటివి వచ్చే ప్రమాదమూ ఉంది.

**శిరోజాలపై..** పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే అల్పాహారం దాటవేత కురులనూ ప్రభావితం చేస్తుంది. ప్రొటీన్ల శాతం తగ్గడంతో శరీరంలోని కెరొటిన్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో శిరోజాల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో జుట్టు రాలుతుంది. ఒత్తైన జుట్టు కావాలంటే ప్రొటీన్లను ఉదయం ఆహారంలో అధిక మొత్తంలో తీసుకోవడం తప్పని సరి. అల్పాహారం తీసుకోకపోవడంతో కొవ్వు స్థాయులు పెరిగి అధికబరువు సమస్య దరిచేరుతుంది. లండన్ క్యాన్సర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ప్రకటించిన నివేదిక ప్రకారం. ఈ సమస్య క్యాన్సర్‌కు కారణమవచ్చు. అలాకాకుండా ఉండాలంటే పోషకవిలువలున్న అల్పాహారాన్ని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# మీది జిడ్డు చర్మమా ?



జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసు కోవచ్చుంటు న్నారు నిపుణులు.

- పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.
- తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.
- ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐస్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.
- గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.
- సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్ల ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.
- నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ❑

# అలకలు మంచికేనట..



దంపతుల మధ్యచిన్నా, పెద్దా గొడవలు చాలానే వస్తుంటాయి. అందుకు పెద్ద పెద్ద కారణాలే అక్కర్లేదు. అవి ఎప్పుడైనా, ఎందువల్లైనా రావొచ్చు. అయితే, వాటి వల్ల మీ భాగస్వామి గురించి తెలియని కొత్త విషయాలను మీరు తెలుసుకోవచ్చు. తిరిగి వాటిని పునరావృత్తం కాకుండా చూసుకుని మీ బంధాన్ని బలపరుచుకోవచ్చు.

❖ తగాదా జరిగిన ప్రతిసారీ కొంతమంది విడిపోవాలనుకుంటారు. కానీ, ఒక్కోసారి ఈ గొడవల వల్ల ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ బయట పడుతుంది. అది మరింతగా పెరుగుతుంది. నిజానికి బాధని గుండెల్లో పెట్టుకుని ఒంటరిగా కుమిలిపోయే కంటే.. దాన్ని వెళ్లగక్కేస్తే ఆ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది. దాంతో ఇరువురి మధ్య మరింత నమ్మకం ఏర్పడుతుంది.

❖ గొడవల వల్ల లాభాలున్నాయి కదాని ప్రతిసారీ కయ్యానికి కాలు దువ్వకూడదండోయ్! తగాదాలనేవి అనుకోకుండా వచ్చినప్పుడు వాటిని వీలైనంత సామరస్యంగా పరిష్కరించుకోవాడానికే ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే దాంపత్య జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. వీలైనంత వరకు గొడవలకి వివాహ బంధంలో చోటు ఇవ్వకూడదు. అప్పుడు మాత్రమే భార్యభర్త అనుబంధం సాఫల్యం అవుతుంది. ❑

## చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.



# చిన్న బొజ్జలో ఇబ్బందా ?



చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగు పెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.

❖ వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంన్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.

❖ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

❖ బుజ్జి పొట్టపై కొబ్బరి నూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయాను గుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధాకాన్ని తగ్గిస్తాయి. ❑

# తలకిందుల స్వర్గం

ఆధ్యాత్మికం

ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'మజ్ఞ్నం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పుర మాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హవిర్భాగాలను తీసుకోవడానికి దేవతలు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వెళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

## భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ



**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్ప టికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్ల పై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలం గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ



ఎంటర్ ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్ టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండా ల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసా యి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీ' పేరు విలువ సోమవారం బిఎస్ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్ప నలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలు స్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రొడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రొడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయిం చడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగు మతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడిన ప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫాటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్‌ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్

**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్టర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహీదా ఈఅవార్డును సాధించింది.








**పన్ను చెల్లింపుదారులు అడ్వాన్స్ పన్ను చెల్లించవలసి ఉంది**

- ఏ పన్ను మదింపుదారైనా, ఆర్థిక సంవత్సరానికి రూ.10,000/- లేదా ఎక్కువ మొత్తం మూలం వద్ద పన్ను తీసివేత/సేకరణ, పన్ను తగ్గింపు ఉన్న జీతం పొందే ఉద్యోగితో సహా.

**చెల్లింపు యొక్క పద్ధతి**

- 1961 ఆదాయపు పన్ను చట్టం యొక్క 44AB సెక్షన్ క్రింద ఆడిటెడ్ కావలసిన ఎకౌంట్స్ ఉన్న మదింపుదారులకు కూడా మరియు కార్పొరేట్‌లు అందరికీ ఇ-చెల్లింపు తప్పనిసరి.
- ఇ-చెల్లింపు విధానం ఇతర పన్ను చెల్లింపుదారులకు కూడా సౌకర్యవంతమైనది మరియు అది కరెక్ట్ క్రెడిట్ హామీ ఇస్తుంది.

**షెడ్యూల్**

| గడువు తేది | మొత్తం |
| --- | --- |
| 15వ డిసెంబర్, 2023న లేదా ముందు | అడ్వాన్స్ పన్ను యొక్క 75% చెల్లించవలసినది |

మీ అడ్వాన్స్ పన్ను యొక్క 3వ వాయిదాను చెల్లించండి

**15వ డిసెంబర్, 2023**

ఇ-బ్రోచర్‌ల కొరకు QR కోడ్ స్కాన్ చేయండి

ఆదాయపు పన్ను శాఖ

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్

మరింత సమాచారానికి దయచేసి www.incometax.gov.in దర్శించండి

మరింత సమాచారానికి QR కోడ్ స్కాన్ చేయండి

cbc 15401/13/0020/2324

@IncomeTaxIndia @incometaxindia.official @IncomeTaxindiaofficial @Income Tax India @Income Tax India Official


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.